
చరిత్ర

# ద్విపద వాఙ్మయం



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుపు మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014




ప్రచురణ-౨

★

# ద్విపద వాఙ్మయము

డా. శ్రీమతి పి. యశోదారెడ్డి
రీడర్, ఆంధ్రశాఖ, మహిళాకళాశాల
ఉస్మానియా విశ్వవిద్యాలయము

★

కళా స్రవంతి
సాంస్కృతిక సంస్థ
న్యూ నల్లకుంట, హైదరాబాదు-44.

ఆంధ్ర సాహిత్యమున నాటినుండి నేటివరకు వర్ధిల్లుచు వచ్చిన వివిధ ప్రక్రియలయొక్క స్వరూపస్వభావముల పరిజ్ఞానము తెనుగు వారికి సంక్షేప రూపమున అందజేయు తలంపుతో కళాస్రవంతి ప్రతిమాస కార్యక్రమమును జేపట్టినది. ఆ యా అంశములనుగూర్చి ప్రగాఢమైన పరిశోధన గావించిన పండిత ప్రకాండులచే ఉపన్యాసము లిప్పించుటకు ఏర్పాటు చేయబడినది. ఆ ఉపన్యాస పరంపరలో "ఆంధ్రవాఙ్మయారంభదశ" పై ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారు 2-4-1972 న కావించిన యుపన్యాసము కళాస్రవంతి తొలి ప్రచురణముగా వెలువడియున్నది.

కళాస్రవంతి ప్రచురణలలో రెండవదైన ఈ గ్రంథము డా॥ శ్రీమతి యశోదారెడ్డిగారు 7-5-1972 న కావించిన యుపన్యాసము. శ్రీమతి యశోదారెడ్డి గారు హరివంశములో పరిశోధనచేసి డాక్టరేట్ పొందినారు. యునివర్సిటీ మహిళా కళాశాల ఆంధ్రభాషలో రీడరుగా పనిచేయుచున్నారు. వారు ద్విపదవాఙ్మయము పై ప్రత్యేకముగా కృషిచేసి యీ వ్యాసమును వ్రాసియిచ్చినందుకు వారికి మా ధన్యవాదములు.

శ్రీమతి రెడ్డిగారు ఉపన్యాస మొసగిన నాటిసభకు సాంకేతిక విద్యా శాఖామాత్యులు శ్రీ ఎ. మదన్‌మోహన్‌గారు అధ్యక్షత వహించి సభకు అతిశయ మైన శోభను, మా కార్యక్రమమునకు విజయమును సమకూర్చి సాహిత్యముపట్ల వారికిగల అభిమానమును విశేషించి మా సంస్థపట్ల వారి వాత్సల్యమును ప్రకటించినారు. వారికి కళాస్రవంతి సర్వదా కృతజ్ఞతమై యుండగలదు.

—కళాస్రవంతి.

# ద్విపద వాఙ్మయము

సాధారణముగా లోకమునందింతవఱకు స్థాపితములై నిత్య వ్యవహారసిద్ధములైయున్న నియమములను గాదని క్రొత్తగా బయలు దేరినయొక మతముగాని, సిద్ధాంతముగాని నవ్యప్రక్రియా విశేషము గాని వేళ్లూని గట్టిగాఁ బాదుకొని యందఱి మనములఁ జూఱ గొనవలయును అందుకు సాధనము బహుళప్రచారమొక్కటియే. ఈ ప్రచారసాధనా పరికల్పనోపాయము పరిణతబుద్ధియైన యా నవ్య సిద్ధాంతకర్తపై నాధారపడియుండును. ఈ నవ్యతసంఘమున కాయువు పట్టువంటి మతమును బురస్కరించుకొని వచ్చినప్పుడా సంఘము యొక్క సంపూర్ణస్వరూపమునే మార్పఁగలుగును. ఇది కేవలము మన దేశమునకు మాత్రమే నియమితమైనదికాదు. సార్వదేశికమని చారిత్ర కులు, సాహిత్యవేత్త లెఱిఁగియే యున్నారు. ఉదాహరణమునకు మధ్యయుగమునం దైరోపాఖండమున 'ప్రొటెస్టెంట్' మత మావిర్భ వించి యామత మేవిధముగా వారి యాచార, వ్యవహార, సాహిత్య, తత్త్వకళా విశేషములందెట్టి మార్పులఁ గొనివచ్చినదో యే విధముగా Renaissance యుగమును స్థాపించినదో విజ్ఞు లెఱిగియేయున్నారు.

ఆ విధముగనే దక్షిణాపథమునందు 12వ శతాబ్దమునం దొక ధార్మికవిప్లవము బయలుదేరినది. ఈ పెనువెల్లువ యింతవఱకేర్పడిన పునాదులను కదిలించివైచి నిమ్నోన్నతములను సమ మొనరించినది. అట్లుచేయుటకు శివకవులు సాహిత్యము నొక ప్రత్యేకసాధనముగాఁ జేపట్టినారు. ఈసాహిత్యమువల్ల కేవలము పండితమండలి యాభిముఖ్య మును సంపాదించుటయేకాదు ఆ మత సాహిత్యము స్త్రీ బాల వృద్ధ సామాన్యముగా నింటింట ప్రవేశమునుబొంది ప్రాచుర్యమును బొంద వలయును. అప్పుడే యది ప్రజామతమై సర్వజన సమాదరమునుపొంది స్థిరపడగలదు. ఈరహస్యము నెఱిగియే శివకవులు జనసామాన్యమునకు సుబోధమగునట్టి సరళభాషలో ప్రచారము సేయుటకు బూనినట్లు తెలియుచున్నది. దీనినే కన్నడకవులు "సులిదబాళెయహణ్ణి నందలి శర్కరకేళీశైలి" యని పేర్కొనినారు. ఇఁక మన యాంధ్రదేశము నందుఁ బ్రధానముగా నీ భక్తిప్రధానమైన వీరశైవమున కుపజీవ్యుఁ డైన మహాకవి పాల్కురికి సోమనాథుఁడు. ఈతడే శివకవి సమూహా

మునకును ద్విపద సాహిత్యమునకును గురుపీఠమని చెప్పఁదగినవాఁడు. ఈతఁ డారూఢ గద్యపద్యాదిప్రబంధపూరిత సంస్కృతభూయిష్ఠ రచన మానుగ సర్వసామాన్యంబుగాదని తలంచి తేటతెనుఁగున కోర్కెలు దైవారఁగ ద్విపదలు రచించినాడు. ఇఁక ద్విపద యననేమి ? యని పరిశీలించవలయును. 'ద్విపద' యను శబ్దమును బురస్కరించుకొని చూడగా నిది సంస్కృతచ్ఛందమువలె గోచరించుచున్నది ఇఁక సంస్కృత నిఘంటువులను బరిశీలింపగా నది రెండుపాదముల ఋక్కని తెలియుచున్నది. ఇఁక నిందు ద్విపద ద్విపదా, ద్విపదికా, ద్విపదీ అను పదములు గోచరించుచున్నవి.

ద్విపదికా .- గీతభేదే 'శుద్ధాద్విపదికా గీతి ర్జంభశీత్యభిధీయతే' ।
(వాచస్పత్యమ్)

ద్విపదీ :- ద్వౌపాదౌయస్యాః పాదః అంత్యలోపే కుంభపద్యా । ఋగ్భిన్నే । ద్విపదయుక్త గీతిభేదే, మాత్రాయుక్త భేదేచ"

అని యిదియొక గీతికాభేదమువలెను, వేద ఋగ్భేదముగను గానవచ్చుచున్నది. ఇఁక నీ పదము మాత్రాచ్ఛందోవిశేషమున కర్థమైనపుడు ద్విపది యనియు ఋగ్విశేషమున కర్థమైనపుడు ద్విపద యనియు బిలువబడుచున్నట్లు కొన్ని నిఘంటువులందు గానవచ్చుచున్నది.[1]

మరియు నిట్లే సంగీతశాస్త్రమునందు సయితము 'ద్విపదగము' 'ద్విపది' యనుపేర్లతోఁ గానవచ్చుచున్నదని శ్రీ నిడదవోలు వేంకటరావుగారు పేర్కొని యా యా సంగీతశాస్త్ర గ్రంథములనుండి ఉదాహరించినారు. ఉదాహరణమునకు "ద్విపదగస్య సారసాది భేదాస్సప్త వర్త్తంతే సంగీతచూడామణౌ స్పష్టం ద్రష్టవ్యమ్" [సోమేశ్వరః 290 - 291 పుట].

త్రయోగణా గురుశ్చాంతే
ప్రథమే ఽథ తృతీయకే
ద్వితీయే చ తురీయే చ

---

1. శబ్దస్తోమ మహానిధి; శబ్దార్థ చింతామణి, Monior Williams.

**Oc A song composed in this metre, A kind of metre : a particular manner of singing.**

ద్వౌ గణౌ ద్వౌ గురూ తథా
జగణో నాత్ర కర్తవ్యో । భాగాంతే యమకం భవేత్
ఇతి ద్విపదగం నామా — అనియు, మఱియు
"కరణాఖ్యేన తాలేన
గాతవ్యో గమకాంతరే
ఆభోగో౽న్యపదైః కార్యో
న్యాసస్తాలాద్విమానతః
ద్విపదీ చ భవేదేవం" [హరిపాలః]
అనువానిని చూపవచ్చును.

వీని నన్నిటిని బురస్కరించుకొని చూడగా నిదియొక వైదిక ఋక్ఛందోవిశేషమనియు గానానుకూలమై సంగీతశాస్త్రమునందుఁ గూడ చోటుచేసుకొన్న గీతికావిశేషమనియు దెలియుచున్నది కాని ఈ లక్షణములను ప్రస్తుతము మనకుఁ బరిశీలనీయమైన ద్విపదలక్షణము లతో బోల్చి చూడగా నిది సంస్కృతచ్ఛందోవిశేషమని కాని, తజ్జన్యమని కాని చెప్పుటకు వీలులేదు. కావున నీ ద్విపద దేశీయమును జాతీయము నైన ఛందోవిశేషమని చెప్పబడుచున్నది. ఇఁక గన్నడములో 'దువయి' అను నొక పద్యముగలదు. అయ్యది మన ద్విపద పేరికి సరియైయున్నది. కాని యీ రెంటి నడకలను పోల్చిచూడగా నివి మిక్కిలి దూరముగా నున్నవి. కావున నిది కన్నడులనుండి తెలుఁగువారు తెచ్చుకొనిన ఛందోవిశేషముగ గణించుటకు వీలులేదు.

ఇఁక మన శాసనములను బరిశీలింపగా నందు రెండు ద్విపదలు కలుపగా నగు తరువోజ గోచరించుచున్నది. తెలుఁగులో నొక కావ్యమే పొడసూపకమున్ను ఏ ఛందస్సు దేశీయమై యాదరింపబడి యున్నదో యా ఛందస్సునందలి గేయానుకూలతను స్వీకరించి యనాయాసముగఁ గూర్పదగిన ద్విపదచ్ఛందోరూపమునందు మొదట సారిగ మహాకావ్యమును వెడలించినకీర్తి పాల్కురికి సోమనాథునకు దక్కినది. కన్నడులకు త్రిపద యెట్లో తెలుఁగువారికి ద్విపద యట్లె జనామోదమును బడసినది.

ద్విపద లక్షణము:- ఇది రెండు పాదములఛందము. మూడింద్ర గణములపై నొక సూర్యగణమును జేర్చుటవలన ద్విపదపాద మేర్పడును. యతివిషయమునందీ రెండుపాదములలో నేపాదమున కాపాదమే

వెలుగుచుండును. వేర్వేరుగానున్న ఈ రెండుపాదములను ప్రాసాక్షర మేకముసేయుచుండును. కాని మంజరీ ద్విపదయం దీ నియమము కూడ లేదని తెలియుచున్నది. ఉదాహరణమునకు కావ్యాలంకార చూడామణి యందు

"శక్తి త్రయంబును సవితృండుం బాద
విక్రేడికులు మృదు ద్విపదకి నెపుడు
వఱియుఁ బ్రాసంబును వలయు దీనికిని
వలదు ప్రాసంబంద్రు వరుస మంజరికి"

అని చెప్పఁబడియున్న వాక్యములఁ బేర్కొనవచ్చును. ఇచ్చట కావ్యాలంకార చూడామణికారుఁడు ద్విపదను ద్విపదియని వాడుట గమనింపదగినది.

లాక్షణికులైన యనంతాదులు ద్విపదయందలి యతినిగూర్చి చెప్పుచు

శ్రీమందిరాకారు ప్రతదైత్యాధీశుఁ
గీర్తించుచోఁ బుణ్యావర్తమండనుచు
యతిమాఱు ప్రాస మిట్లచ్చోట నిడక''

యని చెప్పి ద్విపదయందు ప్రాస యతిని నిషేధించినారు. కాని యీ లాక్షణికులకన్నఁ బూర్వుఁడు, ద్విపదవాఙ్మయమునకు బ్రహ్మకల్పుఁడైనట్టి పాల్కురికి సోమనాథుఁడు ప్రాచీనతమములైన గ్రంథాధారముల నుద్ధరించుచు పండితారాధ్య చరిత్రయందు

''జాతులు మాత్రాన సంధానగణవి
నీతులుగాన 'యనియతగణై 'ర
నియనుఁ 'బ్రాసోవా' యనియు 'యతిర్వా' య
నియుఁ జెప్పు ఛందోవినిహితోక్తిగాన
ప్రాసమైనను యతిపైవడియైన
దేసిగా నిలిపి యాదిప్రాసనియతి
దప్పకుండఁగ ద్విపదలు రచియింతు"నని

ధైర్యముగాఁ జాటినాఁడు. సోమనాథుని రచనలను బురస్కరించుకొని దేశిగా ననియతములైన మాత్రాగణచ్ఛందో విశేషములందు ప్రాస యతి ప్రాచీన లాక్షణిక సమ్మతమయినట్లు దెలియుచున్నది.

ఇఁక సోమనాథుఁడు ద్విపద కొక మహోన్నతార్థమును గల్పిం

చుచు "నడియునుగా నైహికాముష్మిక ద్విపద హేతువగుట ద్విపద నాఁబరగు" నని చెప్పి యీఛందము నిహపరసుఖహేతువైన పుణ్య మూర్తిగా భాసింపఁజేసినాఁడు. ఇఁక కవిజనాశ్రయమునందు

"ఇంద్రగణములు మూఁడినగణం బొకటి
చంద్రాస్య ద్విపదకుఁ జనుఁజెప్పరేచ"[1]

అని చెప్పి యతి విషయమునందు ప్రాసయతి కూడునా? కూడదా? యను విషయము నేమియుఁ జెప్పలేదు.

తాళ్ళపాక తిరువేంగళనాథ కృతమైన అష్టమహిషీ కల్యాణము నందు కవి ద్విపదలక్షణమునుగూర్చి ప్రస్తావించినాఁడు.

"వాసవులు ముప్వురు వనజాప్తుఁ డొకఁడు
భాసిల్లునది యొక్క పదము శ్రీకాంత
క్రమమున నీనాల్గు గణములు నడచుఁ
గ్రమ దూరముగఁ బ్రయోగము సేయరాదు
ఆ పాదమునకు మూఁడవగణం బాది
దీపించు యతి యంబుధిప్రియతనయ
యుపమింప నవి ప్రాసయుతములై రెండు
ద్విపదనా విలసిల్లు వికచాబ్జపాణి
ద్విపదకు ద్విపదకుఁ దెగఁ జెప్పవలయు
నెపుడు సంస్కృతమున నితర భాషలను
యతులలోపలఁ బ్రాస యతి దక్క సకల
యతులు చెల్లును బ్రయోగానుసారమున
ద్విపదతో ద్విపద సంధిల నేక శబ్ద
మపుడు రెంటనుగూర్ప నదియు యుక్తంబు
మరియు సంస్కృతపు సమాసరూపమున
నెరయ నెన్నిటినైన నిర్మింపఁదగును
తెనుఁగున గూర్చిన ద్విపద యంత్యమున
నొనరఁ గ్రియాంత సముచ్చయాంతములఁ
దనరు నకార ముత్వము గూడెనేని
వినుతింప నుత్తర ద్విపదాదియందు

1. కవిజనాశ్రయము, జాత్యధికారము.

గొనకొన్న స్వరముతోఁ గూడఁగాదనుచు
నొనరింప సుకవీంద్రు లుద్దండమంద్రు
లరసున్న నొనగూర్చ నమవైన హల్లు
గరిమ నీ ద్విపదాదిఁ గనుపట్టెనేని
తొలివిభక్తికిఁ దక్కఁదుది విభక్త్యంత
ములు నకారములును ముకురబింబాస్య
యా నకారముచెల్లు నరసున్నలగుచు
నా నీలకచభృంగ యలమేలుమంగ
యను లక్షణంబుల ననువొంద సుకవి
జనసుప్రయోగైక శరణమై నిఖిల
జగదేకనుత విరాట్ఛందోవతీర్ణ
యగుచునే ద్విపదవిఖ్యాతి చెలంగ''

**అ.మ.కళ్యా. ఆ. 1-131 నుండి 150**

అని వ్రాసిన ద్విపదలను బురస్కరించుకొని చూడగా నీ ద్విపదకు లక్షణ మంతసులభతరమై కానవచ్చుటలేదు. ప్రాస యతిదక్క సకల యతులు చెల్లునని కంఠోక్తిగాఁ జెప్పి ద్విపదలయందుఁ బ్రాస యతిని వాడుటను గర్హించినాఁడు. కేవల మొక్క యతివిషయమునందేకాక క్రియాంత, సముచ్చయాంతమైన యుత్వవిశిష్టనకారోపయోగము నందును, పాదాదియందును, పాదాంతమందును, సంధికార్యములందును సయితము నియమమును బాటించి లక్షణమును జెప్పినాఁడు.

మఱి బసవపురాణకర్తయగు బచ్చు సిద్ధకవి యనునాతడు—

"ఇలఁ బాలకురికి సోమేశుండు మున్ను
దొలగఁక ప్రాసయతుల్ ద్విపదలను
లలి రచించుట యది లక్షణంబుగను
నెలమి రేఫ అకారములు శివ కావ్య
ముల యందుఁ జెల్లుఁ దప్పులుగావు గాన
ఆ పాల్కురికి సోము ననుమతి నేను
దీపితప్రాసయతిచ్ఛందసరణి
నా మహాగురుదేవు ననుమతియట్లె
శ్రీ మెఱయంగ రచించితి నిట్లు"

అని చెప్పినాఁడు. ఇతని వాక్యముల ననుసరించి చూడఁగా శివకవు

అందును ప్రధానముగా పాల్కురికి సోమనాథుని గ్రంథములందుఁ గానవచ్చు రేఫ రకారమైత్రిని, ప్రాస యతిని గొందఱు హర్షించి యనుసరింపగాఁ గొందఱు నిరసించి యా మార్గము ననుసరింప నొల్లలేదని తెలియుచున్నది. ఏది యెట్లున్నను ప్రాస యతివలన ద్విపదకు తాళ లయగతులుకుదిరి గేయత్వము సిద్ధించుచున్నదను విషయము మాత్రము యథార్థము. కావుననే మహాపండితుఁడు, మహాకవియైన పాల్కురికి సోముఁడు తన మతధర్మములను స్త్రీలముఖమున పాటలద్వారమున నిత్యజీవితమందు రంగరించి కలిపి యిమిడింపజూచినాడు. అందుకే యాతఁడు ద్విపదను శ్రవణపేయ మొనరింప నీ ప్రాస యతి నుపయోగించి యుండనోపు. ఈ సందర్భమునందు 'ప్రాస యతి తాళగతి కనుకూలమగుటచేతనే సంగీత సాహిత్యకళానిధియైన భట్టుమూర్తి వసుచరిత్రలో నుపయోగించెనని కీ.శే. గిడుగు సీతాపతి గారు పేర్కొనినారు. ఇక రెండవది పాల్కురికి సోమనాథుఁడు ద్విపదలో నేపాదమున కాపాదము విడిగా వ్రాయక యొకపాదముతో మఱియొకపాదమును గలిపి కొన్ని యెడలఁ గొన్ని పంక్తులవరకుఁ బెంచి వ్రాయుటయనునది. దీనివలన ననఁగా ద్విపదతో ద్విపద ననుసంధించుటవలన వస్తు, భావ, విషయ వివరణావసరములందు భావమెక్కడ కక్కడకు తెగిపోక పూసలలో దారంబుమాడ్కి సాగివచ్చుట కవకాశము గల్పింపబడును. అంతేకాక ఈ విశేష విధానముచేత ద్విపదకు వృత్తరచనతో సమాన ప్రతిపత్తి గలిగినదని విమర్శకు లూహించుచున్నారు.

ఈ విధముగా నావిర్భవించి ప్రవర్ధమానమై వెలసిన ద్విపద సాహిత్యమునంతయుఁ బరిశీలించిచూడగా నీ సాహిత్యము నంతటిని మూడు ప్రధానశాఖలుగా విభజింపవచ్చునని తోచుచున్నది.

ద్విపదవాఙ్మయము

**మతసంబంధములు** | **వీరగాథలు** | **ప్రబంధములు**

తిరిగి మతసంబంధములైన గ్రంథములను రెండుగా విభజింపవచ్చును. అయ్యవి శైవములు, వైష్ణవములు. తిరిగి యీ రెండుశాఖలలో నొక్కొక్కటి ఐదుగా విభక్తమగునట్లు గానవచ్చుచున్నది.

మతపరములు

- వీరశైవము
  - భక్తులచరిత్రలు
  - తత్త్వసంవాదములు
  - తీర్థక్షేత్రమాహాత్మ్యములు
  - అనువాదములు
- వైష్ణవము
  - (శైవమునందలి విభాగములే)

ప్రబంధములు

- చారిత్రకములు
- పౌరాణికములు
- సంకీర్ణములు

అని యీ విధముగా సౌలభ్యముకొఱకు విభజించుకొనవచ్చునని తోఁచినది. కాని యే సాహిత్యమునుకూడ నిష్కర్షగా నే సంకరములేక యిది యిదేనని నిరూపింపలేము. అట్లే ద్విపదవాఙ్మయమును సయితము వస్తువైవిధ్యమును బురస్కరించుకొని యీ విధముగా విభజన మొనరించినాను. లేనిచో దీనిని 1. శివకవి యుగమనియు, 2. తాళ్ళపాక (వైష్ణవ, యుగమనియు 3. వీరగాథా (వీరశైవ) యుగమనియు 4. తంజాపురయుగమనియు నాల్గుయుగములుగా విభజింపవచ్చును. ఈ విభజనము కాలక్రమము ననుసరించిమాత్రమే కాక ప్రధానములైన భావభేదముల ననుసరించికూడ సమంజసమై చెల్లుననుటలో సందేహము లేదు. మచ్చునకొక్కొక్క శాఖనుండి కొన్ని యుదాహరణముల నొసఁగిన నా యీ శాఖలయొక్కయుఁ నాయాకవులయొక్కయు వైశిష్ట్యములను శైలీ సామర్థ్యముల నెరుగుట కవకాశము గలుగును.

శైవద్విపదకర్తలు :- 1. పాల్కురికి సోమనాథుఁడే తొలి ద్విపదవాఙ్మయ కర్తయని చెప్పిన నతిశయోక్తిలేదు. ఈతఁడు బ్రాహ్మణుఁడై వేదవేదాంగ పారంగతుఁడై వరసర్వజ్ఞశిఖామణి యని ఖ్యాతింపఁబడినవాఁడు. కేవలము నుతింపబడుటమాత్రమే కాదు: తానట్టి చెప్పి[illegible]నని తన గ్రంథముల ద్వారమున లోకమునకు విదితమొనరించి

నాఁడు. ఈ మహనీయుని శివతత్త్వగ్రంథములలోఁ బ్రధానములైనవి 1. బసవపురాణము 2. పండితారాధ్య చరిత్రము. ఇతడు తనను గూర్చి బసవపురాణమున "ధర 'సుమహాభాతా పితా రుద్ర' యనెడు వర పురాణోక్తి నీశ్వరకులజుండ" నని చెప్పి యంతలో దృష్టిసనక—

"భక్త కారుణ్యాభిషిక్తుండఁ బాశ
ముక్తుండఁ గేవల భక్తిగోత్రుండ
భ్రాజిష్ణుఁడగు విష్ణురామిదేవుండుఁ
దేజిష్ణువగు శ్రియాదేవి యమ్మయును
గారవింపఁగ నొప్పు గాదిలిసుతుఁడ
వీరమాహేశ్వరాచార వ్రతుండ
ఖ్యాత సద్భక్తిమైఁగల కట్టకూరి
పోతిదేవర పదాంబుజ షట్పదుండ
సత్కృపాత్ముఁడగు కరస్థలి విశ్వనాథు
ప్రకట వరప్రసాద కవిత్వ యుతుఁడ

నని వ్రాసిన ద్విపదలవలన నితని తలిదండ్రులు శ్రియాదేవి విష్ణురామిదేవులనియు, కట్టారిపోతిదేవర శిష్యుఁడనియు, కరస్థలి విశ్వనాథుని వరప్రసాదమువలన కవిత్వము చెప్పనేర్చినవాఁడనియుఁ దెలియుచున్నది. ఇంతేకాక యితఁడు భవుల దర్శన స్పర్శనముల నయితము బరిహరించినవాడు. ఈ విషయమును బసవపురాణమందు "సంభావితుఁడ భవిజన సమాదరణ। సంభాషణాది సంసర్గదూరగుఁడ" నని చెప్పినాడు. మఱియు పండితారాధ్యచరిత్రమున

"భవికృతారంభ సంభవధ్వాననిచయ
భవ నిరీక్షణ రసపాకనిధాన
భవిహస్తగత ఫల పత్రశాకాది
భవిగృహ క్షేత్రాంఘ్రిపదన వర్జితుఁడ
భవిజనదర్శన స్పర్శనాలాప
వివిధ దానాదాన విషయదూరగుఁడ
శుద్ధభక్తిస్థల ప్రకటితమతాచార
సిద్ధ వీరవ్రత శీలాన్వితుండ"

నని పేర్కొనినాఁడు. ఇంత వీరశైవమతావేశము గలిగిన యీతఁడు

"ఉరుతర గద్యపద్యోక్తులకంటె
సరసమై పరగిన జానుఁ దెనుంగు
చర్చింపఁగా సర్వసామాన్యమగుటఁ
గూర్చెద ద్విపదలు గోర్కిదైవాఱఁ
దెలుఁగు మాటలనంగవలదు వేదముల
కొలఁదియకాఁ జూడుఁడిల నెట్టులనినఁ
బాటీతూమునకును బాటియానేనిఁ
బాటింప సోలయుఁ బాటియ కాదె

అని కొలమానమునందలి సామ్యముచేతఁ దా రచింపఁబోవు తెలుఁగు పలుకులు వేదములకొలఁదె యగునని నిరూపించి యింకను

"అల్పాక్షరముల ననల్పార్థరచన
కల్పించుటయెకాదె కవి వివేకంబని"— చెప్పి కావ్యమునం

దర్థ ప్రాధాన్యమునుగ్గడించి

"అకలంకలింగ రహస్యసిద్ధాంత
సకలవేద పురాణ సమ్మతంబైన
యాతత సకల పురాతన భక్త
గీతార్థ సమితియే మాతృకగాగఁ
బూరితంబై యొప్పు పూసలలోన
దారంబుక్రియఁ బురాతనభక్తవితతి
చరితలోపల సంధిల్ల బసవ
చరితమే వర్ణింతు సత్కృతియనఁగ

అని చెప్పుచు కథావస్తువునందు సయుతము నవ్యతను బ్రదర్శించినాడు. ఆ విధముగనే పండితారాధ్య చరిత్రయందు గృతిస్వీకార వర్ణనావసరమున కృతిభర్త సోమనాథుని చూచి యాశ్చఁడింతవఱకుఁ గావించిన బసవపురాణమును బురస్కరించుకొని

"బసవపురాణ ప్రబంధమునందు
ప్రథితపురాతన భక్తగణాను
కథనంబు లితిహాసఘటనఁ గూర్చితి"వని పొగడి యింకను

'పీనులారంగ గురు మల్లికార్జున పండితారాధ్యుల చరిత్ర మర్థివర్ణింపు' మనుచును—

పరిశిష్ట పరిమితప్రాక్తనభక్త

చరితంబు లతిహేస సంగతి నొలయ
సంధింపు పండిత చరితంబునందు
బంధురతన్మహా భక్త్యైకమహిమఁ
బసరింపు మసమవాక్పాటవశక్తి"

అని కోరినాఁడు. ఈద్విపదపంక్తుల బురస్కరించుకొని చూడగా నిదియు నొక ప్రాక్తన భక్తచరిత సంపుటియేయని గోచరించుచున్నది. గ్రంథ రచనా సందర్భమును బురస్కరించుకొని సోమనాథుఁడు

తత్కథావిషయ వైదగ్ధ్యమెట్లనిన
సత్కృతియన నూత్నసంగతి దనర
దొమ్మిదిరసములు దొలుకాడుదాని
యిమ్మడి వర్ణన లెసగంగ ద్విగుణ
మగు నలంకారంబుల నలరుదాని
ద్విగుణార్థభావముల్ దీటుకొనంగఁ
దేటతెనుంగున ద్విపద రచింతు"

అనినాఁడు. మఱియు బసవపురాణమునందువలెనే యీ గ్రంథమందు సయితము 'జాను తెనుఁగు విశేషము ప్రసన్నత' కని

"ఉపమింప గద్య పద్యోదాత్త కృతులు

ద్విపదయు సమమ భావింప నెట్లనిన" అని దాని నిరూపించుటకు బూను కొనిన విధాన మాశ్చర్యము గలిగించుచుండును. ఉదాహరణమునకు

"సరళత సరణి ప్రసన్నత సెన్ను
పరిణతి గణపదపద్ధతి శబ్ద
శుద్ధి ప్రయోగప్రసిద్ధి గళా స
మృద్ధి నానుడి వడి మతిరతి యర్థ
పుష్టి నైజము రసపుష్టి వినూత్న
సృష్టి విశేష్య విశేషణశ్లేష
సొంపు గుమారతపెంపు మాధుర్య
మింపు మృదుత్వంబు నింపోజబుజుత
యమకంబు గమకంబు యతి గతి గార
కము పూరకము గ్రియ గాంతి విశ్రాంతి
రంగుబెడంగు మెఱుంగు సమాస
సంగతి యక్షరశయ్యా సంఘటన

నిపుణత రసికతనేఱు సమాధాన
ముపమాన మవధాన ముత్ప్రేక్ష లక్ష్య
లక్షణవ్యక్తి యలంకారయుక్తి
దక్షత సుమతి విచక్షత యనిన
జాతులు రచనాప్రణీతులు గావ్య
నీతులు రీతులు నేతులుట్టంగ
వరకవు ల్గొనియాడ వర్ణనకెక్క
ధరఁ జెప్పఁ గృతియు నుద్యత్కృతిగాక"

యని రచించిన ద్విపదపంక్తులను జేర్కొనవచ్చును. ఇందు పాల్కురికి సోమనాథుఁ డుత్తమ కావ్యమున కవసరములైన సరళత, ప్రసన్నత, మాధుర్యము, మృదుత్వము, ఓజస్సు, కాంతి మున్నగు గుణములను ఉత్ప్రేక్షాద్యలంకారములను అర్థపుష్టిని, గమక యమకాది శబ్దాలంకారములను, కారక, సమాస, క్రియాసంగతుల నిర్దోషతను, అక్షరశయ్యాది సౌభాగ్యమును, సంఘటనాది సంవిధాన చాతుర్యమును, శబ్దశుద్ధిచేత నలవడిన ప్రయోగసిద్ధివలన నానుడి జాతీయాదులఁ బ్రవేశపెట్టు దక్షతయు వీనివలనఁ గావ్యమునకుఁ జేకూరు రంగు, మెఱుంగు, బెడంగులనేకాక యన్నిటికన్న ప్రధానంబైన వినూత్న సృష్టిని తద్ద్వారమున కావ్యమునకుఁ జేకురు రసపుష్టి నెంతయో విచిత్రముగాఁ బొగడి తనకుఁగల కావ్య నిర్మాణదక్షత బాహాటముగాఁ జాటినాఁడు. ఈ శివకవి పండితారాధ్య చరిత్రము నొక విజ్ఞాన సర్వస్వమువలె, జాతీయముల ప్రోవువలె, వీరశైవధర్మ గ్రంథమువలె, భక్త్యావేశముచేత నొడలెఱుఁగని వీరశైవుని శివావేశమువలె, భక్తిగీతమువలె, జాజరపాటవలె, మహాకావ్యమువలె ముప్పదిరెండు వర్ణనములతోఁగూడిన ప్రబంధమువలె సర్వశాస్త్ర సమీక్షవలె, ప్రాగ్గుణ సమ్మితమును, నవీన మార్గానుయుతమునై కనుపట్టునట్లు దీర్చినాఁడు.

ఉదాహరణమునకు పాణిని ననుసరించి మనశ్శబ్దము నపుంసక లింగము. ఆ వ్యాకరణసూత్ర మాధారముగ నితఁడు

"ననిచినఁ దన ప్రాణనాథుఁ దోడ్తేర
వనజాక్షియొకతె మనసును బంపుడును
జని మనోహారునితోడను రమియింపఁ
దను గిలుఁబాడెగదా మనంబుమ్మ

"నెనయు నపుంసకంబిల మనళ్ళబ్ధ
మనిన పాణిని సూత్ర మాలిసేయుచును
వనిత గోపించుడు వచ్చె నమ్మనసు
వనితలు ముగ్ధలు వలపులిట్టివియ
పనుగొన గురుమూర్తిపతి కూటమునకు
మనసు నపుంసకంబన నెట్లువచ్చు"

నని రచించిన విధానమెంతో మనోహరమై భక్తుడు భగవంతుని నాధుగా భావించి రమించు మధుర భక్తిభావయుతమై యీతని వ్యాకరణ పాండిత్యమునకుఁ బ్రతీకయై యొప్పుచున్నది. పాపమొక స్త్రీ విరహిణియై తన మనోహరుని గొనితేర మనసును బంపినదట. ఏలయన నీ మనస్సు స్త్రీపురషోభయముకాని లింగము. కాబట్టి భయమును విడిచి యీర్ష్యాసూయలను మాని పంపినది. అప్పుడా మనస్సు వానినే దవిలి రమించినది. అప్పుడా స్త్రీ అయ్యో పాణినిసూత్ర మర్థరహితముకదా. యని గేలిసేయ మనసు తిరిగివచ్చినదట. నిజముగా నిందాయింతిముగ్ధత్వము, వలపుయొక్క ఆధిక్యము గోచరించుచున్నది. ఈవృత్తాంతము నుద్ధరించి గురుమూర్తిపతి కూటమునకు మనస్సును నపుంసకమని యెట్లు చెప్పుదును అని మఱియు

"మగలకు మగడగు మత్పతిఁగవయ
మగవాండ్రు నాండ్రుగా మరగుదు రనిన
మనసుగూడుట సోద్యమా పతిననుట"

యని యీ యభవునియందలి భక్తిపారవశ్యమును చాటి దైవరతికమైన మధురభక్తిని ప్రదర్శించినాడు. వాదప్రకరణమునందు సోమనాధుఁడు ప్రదర్శించిన సర్వదర్శనపరిజ్ఞాన మమేయమైనది. ఆ సందర్భమునం దాతఁ డుదాహరించిన మతసంస్థలపేర్లను చదివినంతనే ఆహా యీ సోముని విజ్ఞానమని ఆయనకు నమస్కరింపజేయును. ఉదాహరణమునకు బౌద్ధవాదులు, జైనవాదులు, సన్యాసులు, అద్వైతవాదులు, బ్రహ్మవాదులు, అవేదవాదులు, పాంచరాత్రవ్రతులు, అంతరాలికులు, ఏకాత్మవాదులు, అభేదవాదులు, శూన్యవాదులు, కాలవాదులు, కర్మవాదులు, చార్వాకులు, ప్రకృతివాదులు, మాయావాదులు, శబ్దబ్రహ్మవాదులు, అధ్యాత్మమతులు, పురుషత్రయైకవాదులు, అష్టమూర్త్యైకవాదులు, స్మార్తులు, యోగశాస్త్ర[illegible]

పాదసిద్ధులు, తర్కశాస్త్ర ప్రవీణులు, షట్తర్కవిదులు, కౌటిల్య శాస్త్ర ప్రబుద్ధులు, ఆగమికులు, నక్షత్రపాఠకులున్నారు. వీరందఱికి పండితయ్య పాండిత్య మెటువంటిదనఁగా ?

''మొగి బౌద్ధసమయుల ముక్కుపైఁగత్తి
యొగిని నార్హతసమయుల వీఁపుగోల
దొలఁగని భేదవాదుల కెక్కుగొఱ్ఱు
ఇలఁ బాంచరాత్రవ్రతుల తలగుండు
నేకాత్మవాదుల హృదయశల్యంబు
లోకాయతుల పొట్టలోపలియమ్ము
వెలయ నద్వైతవాదుల రొమ్ముగూట
మఱెదు బ్రహ్మవాదుల కంటకసవు
కాలవాదుల తుది నాలుకముల్లు''

అని యీ విధముగా ఉపద్రవకారకమని చెప్పుచు నా విషమస్థితిని సూచించుటకై ముక్కుపైఁగత్తి, వీఁపుగోల, ఎక్కుగొఱ్ఱు, తలగుండు, హృదయశల్యంబు, పొట్టలోపలియమ్ము, రొమ్ముగూటము, కంటకసవు, గుండెబెదరు, మెడజుట్టెడి పాము, బారిసమఱెదుమిత్తి, నెత్తిగాలము, మనసు తల్లడము, నోరితాళమనుచు నెన్నిటినో సునాయాసముగ జలజల ప్రవహింపజేసినాఁడు.

ఇంకొకచోట మహిమ ప్రకరణమందు బసవాక్షర పఠన మహిమను జెప్పుచు

“బా'యన్న లింగసంబంధసౌఖ్యంబు
'సా'యన్న సద్గురు సత్కృపోన్నతియు
'వా'యనినఁ బ్రసాద వహనంబుఁబొందు
వాయార నటు 'బసవా !' యనిరేని
నలలారఁ ద్రిస్థలోద్యద్భక్తియుక్తి”

గుదురునని ఓంకార మాహాత్మ్యము ను వెల్లడించినట్లుగా నా బసవశబ్దము లోని త్ర్యక్షర మహాత్మ్యము నమోఘ మొనరించి ప్రకటించినాఁడు. ఇఁక పర్వత ప్రకరణమందు, శిలాదుఁడు తపమొనరించు తన్నను గ్రహించిన యభవుని గనుఁగొని హరుఁడు స్వయంభూలింగరూప మవధరించుట. మహాప్రసాదమనుచు—

"అరుదగునే పర్వతాకారమయ్యు
దనువెల్ల శిరమయై నినుధరియింప
దనువెల్ల గన్నులై నినుఁ గనుగొనఁగఁ
దనువెల్ల వీనులై నిను మునువినఁగ
దనువెల్ల జిహ్వలై నిను వినుతింపఁ
దనువెల్ల జేతులై నిను బూజసేయ
దనువెల్ల మనసయై నినుదలంపంగ
నొడగూర్చి ప్రయుక్తి నద్వైత
జడధి ముంపక నాకు సద్భక్తి యొసఁగి"

రక్షింపుమని కోరిన ద్విపదయందు అద్వైత నిరస మొనరించినను భక్తుని శరీరమంతయుఁ బంచేంద్రియకోటులై స్వామి దర్శనార్చన వినుతి ధ్యానములందు నిమగ్నముగావలెనన్న కోరిక యెంతయుత్తమమైనదో రచన యంత యావేశపూరితమైనది. మఱియు నిట్టి రచనయే బసవపురాణమందు గానవచ్చును[1] భక్తితత్త్వరీతి యందీతఁడు జాతి భేదములను పాటింపక యచ్చటచ్చట బ్రాహ్మణులఁ బేరెత్తి కొంత కటుతను బ్రదర్శించినాఁడు. ఉదాహరణమునకు

"అసమాక్షుఁ గొలువని యగ్రజుండైన
వసుధ మాలల మాలవాఁడ కాకెట్లు
మాలడే యాతని మాలఁదన్ ద్రాటి
మాలలు భువిబచ్చిమాలలు గాక"

యని వ్రాసిన మాటలఁ జేర్కొనవచ్చును. మఱొక్కచోట-

"సహజలింగైక్య నిష్ఠాయుక్తిభక్తి
బహుదేవతాసేవ బ్రాహ్మణ పథము
కులసతియట్లు నిశ్చల యుక్తి భక్తి
వెలయాలియట్టుల విప్రమార్గంబు

అని బ్రాహ్మణపథమునకుఁ నిశ్చలభక్తికి గల భేదము కులసతి మఱియు వెలయాలికిఁ గలగినట్టిదని పోల్చి చూపినాఁడు. బసవపురాణమునందు బసవేశ్వరుని పెండ్లి సందర్భమున

---

1. బాపురా మాయన్న బసవకుమార । బాపురా మాతండ్రి భక్తివర్ధనుఁడ
నల్లవో బసవన్న నందీశమూర్తి । ఎల్లవో బసవయ్య ముల్లోకవంద్య

"కోలాటమును బాత్ర గొండ్లి పేరణియు
గేళికజోకయు లీలనటింప (ఇవి నాట్యవిశేషములు)
జాయక "చాఁగు ! బళా!" యనుశబ్ద
మాయతి నాకసం బందిఘూర్ణిల్ల
నలరేఁగి వేణువీణా వాద్యవితతు
లులియుచు లీలతో నొక్కటమ్రోయ
నానందగీతంబు లగ్గించువారు
జతిగీతముల మీఁదఁ జప్పటులిడుచు
నతిశయభక్తితో నాడెడువారు
నాది పురాతనాపాదితస్తుతులు
భేదార్థములు గాఁగ వివరించువారు"

వీరేకాక శివమరులున మిన్నంది యాడెడువారు, తమ్ముమఱచి సుఖమున నిద్రించువారుకూడ కలరని యానాటి వినోదములఁ గొన్ని ప్రదర్శింపఁ జేసినారు.

## వస్త్రములు – అలంకార విశేషములు

పసిడిగొడుగులు, దంతపావలు, రాగిపావలు, వాగెల పాదరక్షలు, జోడుకుప్పసములు, పచ్చడములు, తావులు, మండిళ్లు, వెలిపొత్తి పచ్చడములు, మకుటములలో, పులితోలు మకుటములు, నవరత్న మకుటములు, కంచుమకుటములు, రుద్రాక్షమకటములు, తప్పరములలో సోగతప్పరము, బోడతప్పరము, కొప్పు తప్పరములున్నవి. కుండలములలో సువర్ణకుండలములు, స్ఫటికకుండలములు, రుద్రాక్ష, మణి, హేమ, రజతకుండలములు, రాగికుండలములు, నందికుండలములు, నాగకుండలము లున్నవి. బెత్తములలో వన్నెబెత్తములు, వలిబెత్తములు, వలియంబు బెత్తములు, పులకబెత్తములు, గక్కుబెత్తములు, గౌరిబెత్తములు, వెదురుబెత్తములు, పొంజాయబెత్తములున్నవి.

సోమనాథుఁ డీ గ్రంథమునందుఁ గేవల మొక్క తెలుగునేకాక యితరభాషలను ప్రవేశపెట్టి రచన చేసినాడు. ఉదాహరణమునకు తెలుగువారు "నల్లవో! నల్లవో! నగరాజరాజ । మల్లయా! మల్లయా మహనీయతేజ" అని పాడగా కన్నడులు "నజగమదేవయ్య బిజమాడిరయ్యా । నిజభావ దేవయ్య న్వీత్త బన్ని". ఇక పాడినారు. ఇక ఆరెలు

"మాగరహోన కోమర్షు బాపహ్మాణత
భాగవతేవశే భక్తతేహ్మాణత" యనుచు నడిచినారు.

అరువలు :- అరులు గిరితెయెన్నె యరనేపిరానె
చిరిగిరి నిలయనే చివనెయ్యాణ్ణవనె

అని యనుచు నడచినారు. ఇఁక కొందఱు గీర్వాణభాషయందు
నాయాతి పరిష దాయాహి సఖి త్వ
మాయామి సన్మార్గ మతి రభసేన" అని యనుచు నడచి నారట.

ఇఁక రాగికుండలములు, రాగినందులు, రాగికంచెలు, రాగి జన్నిదములు, రాగియుత్తెరలు, వలుదకొక్కెరలు, బాలెలు, దామ్రఘటన నెలకొను సరిపెణల్, నేవళంబులును, రాగికీర్తి ముఖములు నందెలు, పచకంబులు ధరించి శ్రీశైలము పయనించువారు జంగములు. ఇఁక మిండజంగములు బాగాల కైరగుళియల కరటాలు, సున్నంబు కరటాలు నిండిన యడపతిత్తులు మూఁపుల ధరించి నడిసను సంబెళలు సంకట నిటికి ధవళాంబరములుగట్టి, ఆణుతరుద్రాక్షలు ధరించి ప్రాకటంబున పణ్యాంగనల గ్రేగంటజూచుచుఁ బోవుచుండెడివారు. శీలవంతులు "ముసుగిడి వస్త్రంబు ముందఱజనుల కెసగ మాటిడిత్రోవ కెంతయు దొలగి నడచువారు. బోనపుభాండములు సిన్న చట్టువంబులు నిశిమీఁద జట్టును గౌసెనలు సుట్టిన బోనపుట్టికలు సంధించినట్టి కావళ్ళుగొని చెంతలు పోవుచుండెడివారు. మఱికొందఱు వడివెట్టు వస్త్రములు, తడియొత్తు వస్త్రములు, గుగ్గులము, విభూతి, ముగ్గు, అరటి జోళ్ళు, ఊమగోళ్లు, దంగకుమళ్ళు, గోరుగండ్లు, మేల్కట్టు గట్టెడి వస్త్రములుఁ తెరగట్టు చీరలు మొదలగు నుపకరణతతులుగొని యేగెడి వారు. ఇనుపనేవళములు, ఇత్తడిసరిగెలు, దగరంబులు, పిల్లాండ్లు మట్టెలు, తోల్లుకుప్పసములు, నల్లగాజులు, సంకంబుపూసలు, బన్నసరములు, పటికపు ముక్కెరలు వెట్టుకొని స్త్రీలు వెంటరా చెవుల పీకెలు, నిడుద తోకకచ్చడములు గడియములు, గట్టిలు బూని కుక్కలు, కోళ్లు, ఉడుతలు, నక్కలు వెంటరాగ జోగులు నడచెడి వారు. ఇఁకం గొగులక్రింద్రఁ జెఱుఁగులు నొడిచుట్టి చెప్పులుమెట్టి వలుచని తోల్లుకుప్పసములుపూని కొమరుదలిర్పనెక్కుళ్ళ డిగుళ్ల దమతమ హస్తములూదికొనుచు పుణ్యాంగనలు పోవుచుండెడివారు

నాఁడు నీటికొఱకు ఉత్తిరిములు, పోఁకపొత్తులు, గల్లతిత్తులు రాగి బిందెలు, శేరుపులు, కుండలు, గలఁతులు, గుళ్ళగోరలు, గిండులు, దొడ్డకమండలములు, గరిగలు, బటువులు, కావళ్లుగూడ గరతిత్తులు, మున్నగువాటి నుపయోగించెడివారు.

శివపూజకొఱకు దేవగందలి, దవనము, రుద్రజడ, మర్వము, అఖండబిల్వము, నావురు, మాచి, నేరేడు, జమ్మి, కాంచన, వచ్చ, మారేడు, వెలఁగ, వావిలి, ఉమ్మెత్త, గన్నేరు, నెల్లి, సంపెగ, మునిఁడి, సోమింద మున్నగుపత్త్రిరి నుపయోగించెడివారు. పువ్వులలో నశోక, పొగడ, మల్లె, మొల్ల, కరవీర, తుమ్మి, జిల్లేడు, రేల గురివింద, పొన్న, విరవాది, ములక, వ్రాకుడు, జాది, తామర, కలువ, కింశుక, సురగి, ఉమ్మెత్త, క్రోవి, గుమ్మఁడు, కలివె, తంగేడు, గంటెములగు, గోరింట, గొమ్మి, చెంగల్వ మొదలగు పుష్పములచే శివుని పూజించువారు. పండ్లలో మనమెఱిఁగిన మామిడి, అరఁటి, దానిమ్మ నేరేడులేకాక నేడె, మొరలి, పరికె, హింతాల, జీడి, జిడిముడి, జాన, మేడి, చిలునెల్లి, మొలుగు, మారేడు, బలుసు. సిరివింద, తుమికి, నారంగ, గజనిమ్మ, కలివె, కలుఁజువ్వి, మాది, రావి, బుడమ, కొడుపుడు, పనస, పులువుడు జిలివి, నరిగి పండ్లునుగలవు. కాయలలో వెల్లంకి, రేమిడి, జిగురు, కలివెకాయలున్నవి.

ఇఁక ఆటలందు, కోడంగి, భ్రమరము, సాలెము, బయక, పంచాంసి పేరణి, నాటకము, బహురూపము, వెడ్డంగము. మోకులపై నాడుట, గడలపైనాడుటలు గలవు. ఇఁక బొమ్మలలో తరుణిపుత్త్రికలు, రత్నపుత్త్రికలు, మణిపుత్త్రికలు, ముత్తెపుపుత్త్రికలు, దంతపుఁబొమ్మలు, పసిడిబొమ్మలు, గురుగులున్నవి. ఇట్లెన్నియో గతులు, తాళములు, అభినయములు, విలాసములు, వీణియభేదములు, బంధములు, రూపకములు, నాదములు, మున్నగువాని నెన్నిటినో పేర్కొని పాఠకు నాశ్చర్య జలధియందోలలాడించును. ఈ విధముగా నీ గ్రంథమందు శైవాగమధర్మములను, నాట్యవిశేషములను, జారచోరాది తంత్రములను, నేత్ర, సర్వవైద్యములను, ద్యూతవిద్యను, శకునశాస్త్రమును, వేశ్యావర్ణనమును, కామశాస్త్రమును, వ్యాకరణశాస్త్రమును, వేదాంతమును, తర్కశాస్త్రమును ప్రవేశపెట్టి యీ గ్రంథమునొక విజ్ఞానసర్వస్వ మొనరించినాఁడని చెప్పుటలో సందేహములేదు.

1. శైవద్విపదకర్తలు :- పిడుపర్తి బసవన్న :- వీరశైవదీక్షా బోధ యను గ్రంథమును రచించినాఁడు. కన్నడములోని కెరయ పద్మ రసు వ్రాసిన 'దీక్షాబోధ రగళె' అను గ్రంథమున కిది యనువాదము వంటిది. ఇది గురుశిష్య సంవాదరూపమున వీరశైవ మతతత్త్వమును, గురుశిష్య లక్షణములను, దీక్షావిధానాదికములను దెలుపు నుత్తమ గ్రంథము. బసవకవి దీనిని సూర్యవంశజుఁడును వీరభాషావసీశుని మనుమడును, తిమ్మభూపుని పుత్రుడును, వీరశైవాచార ధౌరేయు డును నగు వీరభూపాలుని యానతిచే రచించి యాతనికే యంకిత మొనరించినాఁడు.

2. పిడుపర్తి సోమనాథుఁడు :- కన్నడములో నత్యంత ప్రసిద్ధ మగు చామరసకృత ప్రభులింగ లీలను దెనుఁగున ద్విపదలో రచించి నాఁడు. ఇతఁ డష్టభాషా కవితావిశారదుఁడు. ఈ గ్రంథమందు బసవే శ్వరుని కాలమున వెలసిన యల్లమప్రభువను నిర్వికార నిర్గుణమూర్తి యొక్క లీలలు వర్ణింపబడినవి. ఈ లీలలన్ని 25 గతులుగ వర్ణింపఁబడి నవి. వేదాంతగ్రంథములలో బ్రభులింగలీలను బోలిన గ్రంథములేదని తత్వజ్ఞుల యభిప్రాయము. ఈ గ్రంథావకారికయందు

"ప్రభులింగలీలకుఁ బ్రతి చెప్పనరిది
యభవు భక్తిస్థితి కది యలవాల
మజ్ఞానతమమున కదియె దీపంబు
విజ్ఞానమున కది విహారణసీమ"

యని యనుచు మఱియు

ప్రొద్దుపోకకువిని పోయెడునట్టి
సుద్దులుగావు విశుద్ధులై విన్న
దనుమనోధనముల తగులూడ్చి శివుని
నెనయ మహోపాయ మిదియని వినుఁడు
అన్నదమ్ములను బోట్లాడిన సుద్దు
లెన్నదు కథలు గావింతుల తోడి
విషమభోగంబుల వెతల వర్ణించు
విషమవాక్యముగాదు వివరించిచూడ
గడుపు కక్కుర్తికిఁ గర్మకాండంబు
తడయక పెట్టు తంత్రంబునుగాదు

రణమిందు నంతఃకరణములతోడ
ఫణికన్యతోడి సంబంధంబు సురత
ముల చిదాకారములయ తత్త్వంబుత్పత్తి
విలసిల్లు నీ కృతి వేడ్కతో వినుఁడు"

అని ప్రాచీనగాథలైన భారత, రామాయణ, భాగవతాదుల నిరసించిన విధానమిందు గోచరించుచున్నది.

ఈ పిడుపర్తికవులు సోమనాథుని దమ గురువుగా భావించి యారాధించినను విచిత్రముగా వీరి రచనములందు సోమనాథునకు సమ్మతమైన ప్రాసయతి గానరాదు.

3. పోచిరాజు వీరకవి :- ఈతఁడు కథావస్తువును బ్రహ్మోత్తర ఖండమునుండి గ్రహించి విభూతి రుద్రాక్షమహాత్మ్యమను గ్రంథమును రచించినాఁడు.

4. ఈపని వీరభద్రకవి :- సోమవారమహాత్మ్య కథను సీమంతినీ కథ యనుపేర రచించినాఁడు.

గౌరన :- నవనాథ చరిత్ర.

5. భద్రకవి లింగభూవిభుడు:-1. సానందచరిత్రము 2. దేవాంగ పురాణము.

6. బచ్చు సిద్ధకవి :- మఱి బసవపురాణము.

7. పోలిశెట్టి లింగనకవి :- నవచోళచరిత్ర

8. జౌబళకవి :- శివరహస్య ఖండము.

9. శ్రీగిరి మల్లికార్జునస్వామి :- సోమవార మాహాత్మ్యమును మంజరీ ద్విపదలో రచించినాడు.

10. గద్దె చంద్రశేఖరకవి :- ఈతఁడు వీరశైవకవి. ఉత్తర హరిశ్చంద్ర చరిత్రమునురచించి కుమారస్వామి కంకితమొనరించినాడు.

11. చిత్తారు గంగాధరుడు :- 1. గంగావివాహమను ద్విపద కావ్యకర్త. 2. సిరియాళచరిత్రమును గూడ రచించినాడు.

12 సిద్ధేంద్రయోగి :- యోగీశ్వర విలాసము.

13. పరమానందతీర్థుడు :- శివజ్ఞానమంజరి.

14. పర్వతమంత్రి లింగనామాత్యుడు :- రుద్రాక్ష మాహాత్మ్యమును రచించినాడు.

ఈ విధముగాఁ గవు లెందఱో శైవ సంప్రదాయము ననుస

రించి ద్విపదలను రచించినారు. కాని మహానుభావుడైన పాల్కురికి సోముని ప్రభావము ముందు వీరందరు దినకరుని ముందలి దివిటీలవలె ప్రబలురై కూడ ప్రకాశమానులుగాలేదు. శైవకవులెట్లు ద్విపదచ్ఛందము నాధారముగాఁ గొని శైవమతపరిచారమును గావించిరో యట్లే మరి కొందఱు కవులు వైష్ణవములైన గ్రంథముల ద్విపదయందు రచించి ప్రజాహృదయమును జూరఁగొన బ్రయత్నించినారు. ఇందు బ్రధానముగాఁ బేర్కొనఁదగిన గ్రంథములు రామాయణములు. అందొకటి గోన బుద్ధారెడ్డికృతమైన రంగనాథ రామాయణము. రెండవది కట్టా వరదరాజకృత రామాయణము.

రంగనాథరామాయణము:— బుద్ధారెడ్డి తండ్రియైన విఠలుఁ డొక్కనాఁడు రమణమైఁ దెనుఁగున రామాయణము క్రమమొప్ప జెప్పెడి ఘనకావ్యశక్తిగల కవులెవరున్నారని యడుగ బుధులు విఠలునకుఁ గుమారుని పేరు సూచించినారు. బుద్ధారెడ్డినిగాంచి విఠలుఁడు "భూమిగవీంద్రులు బుధులును మెచ్చ రామాయణంబు పురాణమార్గంబు తప్పక నా పేరఁ దగనంధ్రభాషఁ జెప్పి ప్రఖ్యాతంబుసేయింపుముర్వి" అని కోరినకోరికను బురస్కరించుకొని రాజులు బుధులు, సుకవిరాజులు, గోష్ఠిరాగిల్లి పొగడుచుండగా

"పదములర్థంబులు భావముల్గతులు
పదశయ్య లర్థసౌభాగ్యముల్యతులు
రసములకల్పన ప్రాసపంగతులు
నసమానరీతుల నన్నియుఁ గలుగ
నాదికవీశ్వరుఁడైన వాల్మీకి
యాదరంబునఁ బుణ్యులందఱు మెచ్చఁ
జెప్పిన తెలుఁగున శ్రీరామచరిత
మొప్పఁ జెప్పెద"

నని ప్రతిజ్ఞగావించి తదనుగుణముగనే రచించినాఁడు. ఈతఁడు వాల్మీకి యాదరమున పుణ్యులందరుమెచ్చ జెప్పిన తెలుఁగున రామ కథను జెప్పెద నని నాఁడేకాని వాల్మీకి చెప్పినట్టుల, జెప్పెదనని యన లేదు. కావుననే మూలగ్రంథమునకన్న నిందుకొన్ని మార్పులు గాన వచ్చుచున్నవి. ఉదాహరణమునకు సులోచనయను పతివ్రతకథ, ఈమె లోక విద్రావణుఁడైన రావణాసురునికుమారుఁడగు నింద్రజిత్తు భార్య,

మహాపతివ్రత, శేషునిపుత్రి. మేఘనాథుఁడు మృతుఁడగుటకు కారణము భర్తృ మరణానంతరము దుఃఖితయైన సులోచన ఘటవించుచు

"మాతండ్రి నన్ను ప్రేమము మీరనీకు
ప్రీతి రెట్టింపఁగ బెండ్లిగావించు
తఱి నీవు జయకాంక్ష దలఁచితివేని
సకలి కార్యంబులు సతితోడఁదెల్పి
అరిగిన నజహారాదుల కజేయుఁడవు
నరులనఁగా నెంత నాకేశవైరి
యనుచు శిరోరత్నమపుడు నాచేతి
కొనరంగనిచ్చి నాకొక బుద్ధిదెల్పె
తనయ నీపతి శత్రుతతిమీఁదఁబోవ
మానుగఁ దలపయి మణినివాళించి
పంపినఁ బగడీర్చుఁ బగతులనెల్ల
నింపుగాఁజెప్పిన నీమామమాట
మఱచి యిప్పుడు నీవు మఱి వైరిదివ్య
శరవహ్నిచే రణస్థలినిద్రవాలితివి"

అని వాపోయినది. తరువాత నీమె భర్తఁగూడ సహగమన మొనరించుటకై మామ యనుజ్ఞ వేడగా నాతఁడు తన యశక్తతను దెలియఁబఱచినాఁడు. అప్పుడు సులోచన

మెలువైన దొలుకరి మెఱుపుచందమున
కలితమౌ తనమేని కాంతిజాలములు
తలకొని భూనభోంతర మెల్లనిండ
జలరుహనేత్ర నిశ్చల బుద్ధిచేత"

విను వీధిచనుదెంచి రఘురాముఁబొగడి పతిభిక్ష పెట్టుమని కోరినది. తిరిగి బ్రతికించుట కుంకించుచున్న రాఘవునిగాంచి హనుమంతుఁడు వారింపఁగా రాముఁడు సులోచనఁజూచి నీవు పతివ్రతవగుదువేని నీ పురుషునితోడ నీచందమెల్లఁ జెప్పుమనినాఁడు. ఆమె అట్లు సేయఁగా నాతఁడు గనువిచ్చి

"నెలఁతచంపినవాఁడు నీతండ్రిగాఁడె
తలపోయ నొరులకు తరమెనన్నెల్వ
నిలిచియుద్ధముసేయు నిమిషమందైన

తనదు ఋణానుబంధము గూడియున్న
నెనసియుందురు నరులింతులఁగూడి
వెలయఁగ యోగవియోగము బ్రహ్మ
వెలయంగఁగల్పించె వెలది జీవులకు
ఇటుగాన మఱికాలహేతువుగాన
కుటిలకుంతల యిటు కూలితిధరణి"

నని జీవునకు యోగవియోగములు నిత్యములగుట మఱియు కాలమునతిక్రమణీయమఁగుటనుగూర్చి చెప్పినాఁడు. ఇట్లు భర్తచే సమాశ్వాసింపఁబడిన సులోచన ధీరయై పతికాయమునుగొని లంకాపురము సొచ్చి సహగమన మొనరించిన విధానమెంతయో కరుణ రసపూరితముగా వర్ణించినాఁడు

ఇట్లే రామాయణమందుఁ బ్రవేశపెట్టిన శునశ్శేపుని వృత్తాంతముఁకూడ భిన్నమైయున్నది. ఉదాహరణమునకు నంబరీషుఁడు యజ్ఞముసేయ సమకట్టఁ బలభేదిచే యజ్ఞపశువునుగోల్పడి ప్రాయశ్చిత్తవిధికై నరపశువు నడుగుచు నాయాయాశ్రమములు వెదకి చివరకు రుచియన్మునీశ్వరుని యాశ్రమమునకువెళ్ళి యొక లక్షగోవులకుమారుగాఁ గొడుకును యాగపశువుగా నిమ్మనినాఁడు. అప్పుడారుచి "నా పెద్దకొడుకుపై వేడ్కసేయుదుఁ బశువుగానీను" అనిచెప్ప మునిపత్ని "నాపిన్నకొడుకుపై వేడ్కసేయుదుఁ బశువుగానీను" అని యిరువురు పూని పల్కగావిని శునశ్శేపుడుర్వీపాలునిజూచి తన పెద్దకొడుకు మాతండ్రిపాటించు దన పిన్నకొడుకు మాతల్లిపాటించు. వారలు నీకేల వచ్చెదనేను" అని యంబరీషుని వెంబడివెడలినాఁడు. ఈ విధముగా రథముపై వెడలిన శునశ్శేపుఁడు పుష్కరాశ్రమభూమిఁ దపోనిష్ఠమైనున్న విశ్వామిత్రుని తన మేనమామఁజూచి

"నను దలిదండ్రులీ నరవరాగ్రణికి
ననఘాత్మ పశువుగా నమ్మిపోయిరి
చెలువొప్ప నీరాజుసేయు జన్నంబు
ఫలియింపఁజేసినా ప్రాణముల్గావు
దల్లియుఁ దండ్రియుఁ దైవంబుగురువు
నెల్ల చుట్టములు నాకివేళనీవ"

యని ప్రార్థింప విశ్వామిత్రుఁడు దనపుత్రులగాంచి

"ప్రాకటంబుగఁ దమ పరలోకమొంద
నై కదా సుతులఁ బుత్రాత్ములుగనుట
పరలోకమిదియు నాపాలికినన్ను
శరణంబుఁజొచ్చె నీసంయమిపుత్రుఁ
డితఁడు నామేనల్లు డితనిరక్షింపుఁ"

డని యడుగ వారలొక్కరును బ్రాణంబులియ్య నొల్లకున్న విశ్వామిత్రుఁడు వారిని శునకమాంసముదినుచు వేయేడులు దుఃఖ మనుభవింపుఁడనుచు శపించినట్లున్నది. ఈ కథను బురస్కరించుకొని శునశ్శేఫుఁడు విశ్వామిత్రునకుఁ బుత్రుఁడుకాక మేనల్లుఁడు. యజ్ఞము చేసినది హరిశ్చంద్రుఁడు గాక యంబరీషుఁడు. ఈవిధముగా నీకథ మన మెఱిఁగిన కథావిధానమునకన్న వేఱైయున్నది.

రాము పాదధూళిసోకిన అహల్యను వర్ణించుచు

"మొగులెల్లవిరియ సోముని కళవోలె
బొగయడంగిన హవ్యభుక్కీలవోలె
గలకదొలంగిన కమలినివోలె
బలుమట్టు గడిగిన బంగారువోలె" శ్రీరామపాద రాజీవ పరాగదూరీ కృతాఘ సందోహయైనదని వర్ణించినాడు.

రామాయణమునందలి వర్ణనములు విపులములై సుందరములై ఉపమాద్యలంకారముల గూడి మనోహరములుగా నున్నవి. ఉదాహర ణమునకు

"కాము దీమములీలఁ గై కొన నేర్చు
కాముని బాణంబు కమనీయకంబు
చెలువొందు నప్సర స్త్రీమూర్తిదాల్చి"

మేనక రాగా నామె "మనోహరాంగములజూచి మదనుండు పేరు వాడి పెళపెళ నార్వ"

"ధ్యానముమౌనంబు దపముఁ బోకార్చి
మేన గళల్గ్రిమ్మ మేనకఁ జూచినాడట" విశ్వామిత్రుడు.

ఈ గ్రంథముననే మఱొక్కచోట శక్రుఁడు విశ్వామిత్రుని తపమును మాన్పుమని రంభను గోరఁగా నామె శక్రునితో

"క్రూరతపంబుగై కొనియున్న యతని
జేర నాతరమె శచీనాథ! నీకు

త్రొక్కెద నమ్మహామూర్ఖుని దిక్కు
నిక్క చూడఁగనోప నీపాదమాన"

యని యనిన విధానములో మహా తపస్సంపన్నుఁడైన శీలఖని మహా మూర్ఖుఁడని వగలాడిచేతఁ బలుకఁజేసి యిరువురి తారతమ్యమును వింత గొలుపునట్లు ప్రకటిత మొనర్చినాఁడు. ఇఁక నీ గ్రంథమందు కానవచ్చు సాంఘికాచారములు.

సీత నలంకరించిన విధానము :-

పన్నీట కుంకుమ పదనిచ్చి యొకతె
చెన్నార మకరిక ల్చెక్కిళ్ళవ్రాసె
తట్టు పునుంగును దగు చందనంబు
దట్టంబుగాఁ బూసె దరళాక్షికొకతె
నుదుట గస్తురిరేఖ నుతముగాఁదీర్చె
నెదుట నద్దముబెట్టె నెలనాగయొకతె
మొలనూలి ఘంట లిమ్ముల మ్రోయనిడిరొ
కులుకు శాలిండ్లపై గొప్ప ముత్యముల
విలసిల్లుహారము వేసె నొక్కరితె"

అని రచించి నాఁటి రాజస్త్రీ లుపయోగించు సుగంధద్రవ్యములను అలంకార ప్రసాధనముల నెఱిఁగించినాఁడు. ఇట్లలంకరింపఁబడిన సీతను పల్లి కనకగవాక్షకలిత గావించినదని రచించి యాకాలమందలి యంతఃపురస్త్రీలు ఘోషాపద్ధతి నవలంబించి, తాము తమకిచ్చ వచ్చిన పురుషులఁగాని వినోదములఁగాని గవాక్షములనుండి వీక్షించు వారని తెలియఁజేసినాఁడు. ఇఁక సీతాకల్యాణసందర్భమును బురస్కరించుకొని కవి యాభరణవిశేషములను వస్త్రవిశేషముల నెన్నిటినో పేర్కొనినాఁడు. ఉదాహరణమునకు

"బంగారుసరిగె కన్పడు కుట్టుపనుల
కంగుల రయికలు కనుపట్టఁదొడిగి
చనుకట్లమీఁదఁబచ్చల బన్నసరము
లును దారహారంబులును బొ[illegible]
ముక్కెరల్నానాగ్రములఁ గీలుకొల్పి [illegible]
మగరాల తళుకుఁగమ్మలును గట్టాణి
బొగడలు చుఱుకుఁ గెంపుల [illegible]

బచ్చుకడియములుల్పద్మరాగములు
గ్రుచ్చినమొలనూళ్లుగోమేదికములు

యందియల్ మొదలైన" హారభూషనాదులఁ బేర్కొని నవనాగరికతకు లక్షణముగా బోసిమెడ లుంచుకొని భర్తల భారము ను దగ్గించిన మనకు సయిత మూసగొల్పఁ జేసినాఁడు. ఈ విధముగా నీతడు కల్యాణవేదికాలంకరణమును, పురాలంకారములను, వర్ణించినాఁడు. మరొక్క విశేషము, ఈ కవి సూర్యోదయ చంద్రోదయ సూర్యాస్తమయాది వర్ణనములు గావింపినను వానిని రామకథతో ననుసంధించియే రచించుచుండును. ఉదాహరణమునకు.

1. "కృతకృత్యుఁడగు రాము కీర్తిపుష్పములు - చతురతమై వేద చల్లినయట్లు కర మొప్ప జుక్కలు గాన్పించెనంత"
2. "ఖలుఁడైన యట్టి యుత్కలుని రావణునిఁ —బొలుపారము క్తికిఁ బుత్తునన్నూడ్కి సంగతి నొప్పారు జాహ్నవియనఁగ-సంగరస్థలి మహోత్సర్యమైయొప్పె."
3. "ఖలుఁడైన యద్దశకంఠునిచేటు - దెలుపుటకై నిశీధిని కచభరము నిరళమైజల్లున విరిసెనోయనఁగ - బరపొంది చీఁకటి ప్రబలమైపర్వె" అను ద్విపదలను బేర్కొనవచ్చును.

ఇంకొక విశేష మీ గ్రంథమున విశ్వామిత్రుఁడు శ్రీరామునకు కృశాశ్వ సంతానములైన యస్త్రశస్త్రముల నిచ్చునప్పటి సందర్భమునందాయా శస్త్రాస్త్రములఁ బేర్కొనుటయేకాక వాని యుపసంహారణాస్త్రములఁ కూడ బేర్కొని భారతీయులకు శస్త్రాస్త్ర ప్రయోగోపసంహారములందుఁగల ప్రజ్ఞను చాటినాఁడు.

కట్టావరదరాజకృత రామాయణము :- తిరువేంగళనాథుఁడు వరదరాజునకు స్వప్నమందుఁ బ్రసన్నుఁడై సుజనభాగధేయంబు శోభన కంబళిల భాగవతానంద పదవియునైన వల్మీకతనయ కావ్యసుధారసంబైన రామాయణము ద్విపదగావింపుము తేటతెల్లముగనని చెప్పఁగా

"బంగరుపువ్వుల పరిమళమై పొ
సంగి జాజులును ప్రసాదమ్మునట్లు"గా రామాయణమును పునరుక్తనులు, ఊచలు, జల్లిమాటలు, అపశబ్దములు, జజ్జుటల్లికలు చేర్పక

"మినుకులు జిగిబిగి మెరవడుల్ జాతి
వార్తలు నుపమలు వర్ణనాంశములు

మూ ర్తిమద్వాక్యముల్ ముద్దులుచూప
నొకమాటకన్న వేఱొక మాట వింత
యొక పాదమునకన్న నొకపాదమొఱపు
నొక దళంబునకన్న నొక దళంబంద
మొక యు త్తరముమించ నొక యు త్తరంబు
వెలయంగా ద్విపద రచించెదనని చెప్పియట్లే కావించినాఁడు.
ఉదాహరణమునకు కై క దశరథుని ఘోరవరముల గోరినప్పుడు
"కానక విషముతోఁగలయ మద్యంబు
పానఁబుచేసి యాపదనొందు రీతి
యాలుగా యనినమ్మి యపమృత్యువైన
పోలసినీతోడి పొందుచేసితిని" అని చెప్పిన సందర్భములో
కై కేయి సౌందర్యము మద్యమువంటిదనియు నందు విషమవలె నా
సౌందర్యాతిశయమునందు కల్మష మిమిడియుండి యది చేయదగని
పొందయ్యె కాలవశమునదశరథుఁడు పొందినాఁడని ధ్వనింపఁజేసినాఁడు.
ఇఁక రాముని వనవాస గమనవార్తను విని కౌసల్య దుఃఖించుచు
"గొడ్డువీఁగినయట్టి - కొమ్మలకెల్ల
బిడ్డలులేరను పెనుచింతగాని
యితర దుఃఖములు వారెఱుగరు నీదు
కతమున శోకసాగర మగ్ననైతి"నని చెప్పిన వాక్యములలో
సాధారణమైన స్త్రీ హృదయమును బ్రకటింపఁజేసినాఁడు. ఇట్లే
"మగఁడొల్లనట్టి యమ్మగువలకెందు
జగమెల్ల వెదుకఁ బూజ్యతలేలకల్గు"నని వ్రాసిన మాటలలో
సంఘమునందు స్త్రీ జీవితమునకు భర్త యనురాగ మెంత యావశ్య
కమో తెలియఁజేసినాఁడు. మఱొక్కచోట
"బందికానికిఁ జిక్కి పాదఘట్టనల
గందువులను బూడ్చుకల ధనం బెల్లఁ
బూరికలెత్తి చూపు గృహస్థురీతి" యని వ్రాసిన మాట
లలో ధనమునంతయు ధనికులు నాఁడు భూమియందు స్థాపితము సేయు
వారని చోరులు బాధింపఁగావారు పూడికలుతీసి దాచినధనమును దీసి
యిచ్చెడివారని తెలియఁజేసినాఁడు. మఱియు నిట్లే సుందరకాండమున
నిద్రించిన రావణాసురుని వర్ణించుచు

"పట్టెమంచము పువ్వుబోనుపు మెఱుఁగు
పట్టుతలాడయు బటువు పిల్లలును
జానుపుమేఁదట బవరించి నిదుర
చేసున్న రావణుఁ జేరి వీక్షించి
యుడిగపు బిత్తరు లోలగింపఁగ
నడపలగద్దియలును గంబళంబులును
బుడిసిళ్ళుండాటు" యని వ్రాసిన ద్విపదలలో నా గర్భ శ్రీమంతుఁడైన ఒక మహాభోగి శయ్యను వర్ణించినాఁడని చెప్పవచ్చును. మఱియు భరద్వాజాశ్రమమును వర్ణించుచు సాంగుబళానులాపములు, కొలవణి కొలవణ కోలాటము, పేరణి, కోలచారిణి చిందు, గుజ్జరి మొదలగు దేశి నాట్యములును, మద్దెల, తాళములు, రావణహస్తము, దండి మొదలగు ఉపకరణములను బేర్కొనినాఁడు. ఈతని కాలములో కోటలోని పరివారములో అవసరములవారు, అంగరక్ష సువారంబువారు, సంబళబత్యంబులవారు, పంపుడుమూకలు, కైజీతగాండ్రు, ఒంటర్లు అను డెబ్బదిరెండు నియోగములవారుండెడివారట. ఇఁక వక్కణలు చదువుట. ప్రభువు మేల్కొనుటకు ముందు వందిమాగధులు

"వసుధేశమీ నిద్ర వారింపవలసె
చేరితిమిట కొల్వుసింగారమగుఁడు
ఓరిపుఁడిక నామతీర్థాదికములు" అని వ్రాసిన ద్విపదలలో వైష్ణవులైన ప్రభువులు లేచి నామము (బొట్టు) తీర్చి మంచినీళ్ళు త్రాగెడి యాచారముండెడిదని తెలియుచున్నది. రాజుగారంతఃపురము ప్రవేశించునపుడు శారికాకులము బిరుదు గద్యలను చదువుట కనక పంజరములందున్న కీరములు

"ఎక్కడ నున్నావొ యెదురేగవమ్మ
అక్కక్క మనయింటి కదె రాజువచ్చె" ననుచు నెచ్చెలులాడు నడినేర్చి పల్కుచుండెడివట. ఈ విధముగా నతడు తన గ్రంథమున పాదాంతమునను పాదమధ్యమునను ప్రాసల నుపయోగించి, యే ద్విపదకాద్విపద విడువడునట్లు రచించి కావ్యకళను బెంపొందచేసినాఁడు.

ద్విపద భాగవతము :- ఇది మడికి సింగనకృతమైనది. నాచన సోమన, పోతన శ్రీనాథాదులఁ జీర్ణించుకొనిన వర్ణనా విధానమందు గోచరించుచున్నది. ఉదాహరణమునకు వివాహితులైన శ్రీరుక్మిణీ కృష్ణుల వర్ణించుచు

"తెరయెత్త ముఖచంద్రదీప్తులు వోలయు
యిరువురు నొండొరు నీక్షించిరంత
హరిచూడ్కి సతిచెక్కుటద్దంబులందు
గరమొప్ప పత్రరేఖల భంగినమరె
వనితచూపులు హరివక్షంబుమీఁద
బెనుపార నీలాలపేరులట్లుండె" నని రచించిన విధానము తిక్కనకృత ఉత్తరాభిమన్యువివాహవర్ణనము దలపింపజేయుచున్నది. మఱియు నిట్లే

"ఎసగంగ నుదయాచలేంద్రంబుమౌళి
పసిడికోహళియన భానుఁడు వొడువ" ఈ ద్విపదపంక్తులు నాచన సోముని దలపించుటలేదా ? మరియు నిట్లే రుక్మిణీ కృష్ణుల వివాహమప్పుడు

కోమరారు నప్పసిఁడికుడుక నక్షతలు
నమరఁగఁ దలబ్రాలు నఖిలవస్తువులుఁ
బసిడిపళ్ళెరముల బహుభంగిఁబూని
రసికతమీరి పేరంటాండ్రుపాడ
నాలోన రుక్మిణి నంబుజోదరునిఁ
బ్రాలపొంగుల మీఁదఁబరగంగనుంచి
తెరవట్టి సౌభాగ్య దివ్యవస్తువులుఁ
గరముల నునిచి మంగళరావమెలయ
నాయెడ ఘడియాఁరమరసి దైవజ్ఞు
లాయతమాయతమని ప్రీతిఁబల్క" తెరయెత్త వధూవరు లొకరి నొకరీక్షించికొనినారని రచించి నేఁటి మన వివాహ మంగళవిధి నంతటిని దృశ్యమాన మొనరించినాఁడు.

ఇతర వైష్ణవ ద్విపదకర్తలు :- 4 ఆదిండ్లగోకన గయామాహాత్మ్యము, 5. దోనేరు కోనేరునాఁథుడు - బాలభాగవతము, 6. భోసల ఏకోజి రామాయణము, 7 చక్రపురి రామవార్యుఁడు - నలచక్రవర్తి చరిత్ర, 8 తిమ్మనన, సోమయ, బాలసరస్వతీశ్వరుఁడు - ద్విపదభారతము, 9. గోవర్ధన అనంతకవి - మువ్వార్ణవైభవము 10. శేకు మళ్లరంగశాలు - శ్రీభాగవతము, 11. శ్రేష్ఠిలూరి వేంకటేశ్వరుఁడు - శ్రీనివాస విలాసపేవధి 12. దరాబ్బకలిద్దిరి - రుక్మాంగద చరిత్ర, 13.

రేటూరి భావయామాత్యుడు - కామేశ్వరి చరిత్ర, 14. నరసింహుడు - ధర్మజకృష్ణ సంవాదము, 15. ఉలిచిభావజ్ఞుడు - పరశురామాయణము- తాళ్ళపాకవారు, అన్నమయ్య, పెదతిరుమలయ్య, చిన్నన్న, లక్ష్మణార్యకవి, యోగానందావధూత రామారి వెంకాట లింగకవి, కన్నడ నరసకవి, సింగనామాత్యుఁడు, తిమ్మక్క, రంగాజమ్మ మున్నగువారెందఱో కలరు.

వీరగాథలు : కాటమరాజుకథ :- ఇందు యుద్ధమునుండి తిరిగి వచ్చునపుడు ఖడ్గతిక్కన

"యతిప్రాసలుండని యాకైత యేల
సుతిగూడి నడవని సొగసు పదమేల
పతిసూచి మెచ్చని బంటుతనమేల
ఇతరులు మెచ్చని యీసాధనమేల" అని కవితకు యతి ప్రాసలు, పదమునకు శ్రుతి, బంటునకు పతిమెప్పు ప్రధానములని చాటినాఁడు. ఇఁక తిరిగివచ్చిన కుమారునిజూచి తండ్రి

అరులపోటులుగాని అడపల్గావు
మారణాగ్నులుగాని మంత్రాలుకావు
చనుదెంచు చక్రాలు చక్కిలాలుకావు
ఘనచక్రబాణాలు గారెలుకావు, అని మరియు

బంటుతన మే యూ బ్రాహ్మణుఁడే యూరని శూరునకు ప్రాణాంతకములైన పోటులవంటి మాటలతోఁ బొడిచినాడు. ఇఁక భార్య

"బిందెల చన్నీళ్ళు బిరబిర తెచ్చి
పసిడిచెంబుల నీరు పాళాలుచేసి
యక్కడ మంచంబు అడ్డంబు పెట్టి
అర్ధశేరు పసుపు అమరంగనుంచి
కూర్చుండి స్నానంబు గొబ్బునవేయుఁడని" చెప్పి అత్త వద్దకువచ్చి

"గొబ్బుననీ రాడికూతురువచ్చు
దీర్చి అడ్డబొట్టు స్థిరముగాపెట్టు
గంధంబు చెక్కిళ్ళ ఘనముగాబూసి
వళ్లాన అన్నంబు బాగుగాపెట్టుమని. వీరసింహము నబలగా

సంభావించినది. ఇఁకఁ దల్లియు విఱిగినపాలు అన్నంలోఁబోసి కారణమడిగిన కొడుకుతో

అరుణోదయమువేళ అది యెట్లొకాని
''ఆవులు బెయ్యాలు అటు మేయబోయి
అరులతోఁబోరాడి అటుమీద నీవు
విరిగిన నినుచూచి విఱిగెనుపాలు'' అని వీరమాత పుత్రావాత్సల్యమునంతయుఁ గట్టిపెట్టి కొడుకునకుఁ బౌరుషము గలిగింప సూటిపోటిగఁ బలికినది.

ఇఁక పల్నాటి వీరచరిత్రమునందు సయితము అబలలు తమకు సర్వస్వమైన భర్తలను భోగసౌఖ్యమును గాదని వారి కీర్తికి మూలమైన శౌర్య ప్రకటనమునకై ప్రోత్సహించినారు. ఉదాహరణమునకు రైతాంబ కూతురైన మాంచాలతో

ముద్దుల మాంచాల ముదమున వినుము
జన్మవృక్షమునకుఁ జవిగలయట్టి
పటుతరకమనీయ ఫలములు రెండు
కెరలు భోగములొండు కీర్తి రెండవది
తొలిపండు చవిచూచి తొలఁగు నొకండు
మలుపండు చవిచూచి మలఁగునొకండు'' అని మఱియు
''వీరాంశమునబుట్టి వెలయువారలకు
మొదటి ఫలంబది ముఖ్యంబుగాదు
వెలదిరోనీ భర్త వీరశేఖరుఁడు
కీర్తికాముకుఁడయి కేరుచున్నాఁడు
నీవు భోగములపై విరతిఁ ద్యజించి
బాలచంద్రుని నాగబట్టంగవలదని'' బోధించిన విధానమంచెంతయో త్యాగశీలత, సహనము, శుభచారిత్రములిమిడియున్నవి.
ఈ విధముగానీ గ్రంథమునందు సదాచారములు అలంకరణలు, వేశ్యల మాయలు, వీరాలాపములు, బొంగరములు, వానినిచేయు సాధనములు, పిల్లలు లేనివారు పడుపాట్లు, శయనమందిరములు, విలాసవేషములు మున్నగునవి యెన్నియో వర్ణింపఁ బడియున్నవి.

ఇఁక కాచన మైరావణ చరిత్రయందెన్నియో సాంఘికకాచారములను బ్రదర్శింపఁ జేసినాఁడు. ఉదాహరణమునకు శ్రీరాముని

యలంకారములలో

"అలరు శ్రీపాదముల నందెలుబెట్టి
నూతనంబుగ మొలనూళ్ళనమర్చి
కంకణంబులు రత్న ఖచితమైనట్టి
బాహుదండంబుల" కూడఁబెట్టినాడట. ఇఁక నిందుమా
యలు మందులను జెప్పుచు మైరావణుఁడు .

"చవుషష్టి విద్యల చతురుండుగాన
నాయత్త పడుచూచెనపుడు రావణుఁడు
కలసి గౌరులబొంది కప్పరొయ్యియును
గాలిచీరయు నీలికాళయు నమర
వలనొప్పు భూతియు వాయుబంధనముఁ
గనుగట్టు భూకట్టుకావు విభూతి
యుద్వేషణంబును నుత్కర్షణంబు
మోహన భస్మంబు మొదలైన యట్టి
మందులువ...ంచి మానుగావెట్టి" యని రచించిన ద్విప
దలవలన నాఁడు వశీకరణ యోగ్యములైన మందులు భస్మములందు
నమ్మకముగలవారుగఁ బ్రజలున్నట్లు దెలియఁబఱచినాఁడు.

క్షేత్రతీర్థ మాత్మ్యములందు పినాకినీ తీర్థమాహాత్మ్య
మెన్నదగినది.

ఇందలి రచన మావేగవంతమై వాక్యము వెంబడి వాక్యము
సాగిపోవుచుండును. ఉదాహరణమునకు.

"సాటిచెప్పగరాదు స్వామి పుష్కరిణి
వేదాదిసురలకు వేడ్కపుట్టించు
సాధారణంబగు సకలమౌనదులు
నందివక్త్రిమున జన్మంబునుబొంది
బృందారకాదులు ప్రీతిలి బొగడ
దగిన పినాకిని దావాగ్నిబోలి
పొగరెక్కు దుష్కర్మములను వహింప
నిదియు నుత్తమమగునిది పుణ్యానదియు
నిదిద్రవణమోచని ఇది మృత్యుహారమ"నుచు రచించిన
ద్విపద పంక్తులఁ బేర్కొనవచ్చును.

ఇక రాజయోగసారమునందు తరిగొండ వేంకటమ్మాంబ యాత్మను గూర్చిన యవధూతమూర్తిని గూర్చి చెప్పుచు

"అల నభోమధ్య కుంభాకృతిగాను
వెలి లోను వెల్గుచు విషయశూన్యముగ
జలరాశి గతకలశంబు చందానఁ
బొలుపొంద వెలి లోను పూర్ణమైయుండి
అంతయుఁ దానగాక యంతఁ దానగుచు
సంతతానందాబ్ధి చంద్రుఁడై యుండు"నని చెప్పిన విధానముఁను బేర్కొనవచ్చును.

ఇక తాళ్ళపాక తిమ్మక్క రచించిన సుభద్రా కళ్యాణములో నామె స్త్రీ జనసామాన్యములైన భావముల వేడుకలుఁ బొందుపఱిచి సరళముగా రచించినది. ఉదాహరణమునకు సుభద్ర యర్జునకుఁ గావించిన పరిచర్య "పొలుపైన రత్నాల బొమ్మరింటికిని-తళుకైన పగడాల దారబందములు పచ్చల తలుపులు పన్నిదుగురుగు - ల్చంపు దంతాన సమరు బొమ్మలును గూర్చి పెండ్లిచేసెడిదట. ఇక అత్తవారింటికి వెళ్ళు సుభద్రకు నీతులు సెప్పుచు "చనవిచ్చినాఁడని సకియరో నీవు - పలుమాటలకు నెట్ల పాలుపడవద్దు పొలతి నమ్మగరాదు పురుషుల నెపుడు - పలురీతి కృష్ణ సర్పమ్ములై యుందురు" అని పురుషులనుగూర్చి స్త్రీలకు బహుపరాక్కుల వచించినది. ఇక నిల్లె ద్రౌపదిని వర్ణించుచు "తలపోసె మనసులో తాళంగలేక యేమివస్తువులైన వియవచ్చుగాని - ప్రాణేశునిచ్చి మఱిబ్రతుంగరాదు" అని యీ విధముగా స్త్రీ సహజ భావములను వర్ణించుచు రచించినది కవయిత్రి.

ద్విపదకావ్యములు:- ద్విపదకావ్యములలోఁ బ్రధానముగఁ బేర్కొనఁదగినవి-

1. గౌరన హరిశ్చంద్ర ద్విపద 2. తాళ్ళపాక తిరువేంగళనాథుని యష్టమహిషీ కళ్యాణము మఱియు నుషాపరిణయము 3. విజయరాఘవ నాయకుని రఘునాథ నాయకాభ్యుదయములని చెప్పవచ్చును.

ద్విపద హరిశ్చంద్రోపాఖ్యానము:- ఇందలి రచన సరళమయ్యునతి ప్రౌఢమును సుందరమునైనది. ద్విపదలీత్నిి కనుసన్నల మెలఁగి నడయాడుచుండును. సూత్రధారుఁడాడింపఁ జెక్కుజాడలనాడు బొమ్మల పగిది దిరుగుచుండును. ఇందలి పాత్రలు సజీవములై తమ తమ స్వా-

రంతస్స్వరూపములఁ బ్రదర్శించుచుండును. ఇతనికి దేశీయమైన తెలుఁగు భాషపైఁగల యధికారమింతంత యనరానిది. ఈతని రచన యొకప్పుడా వేళపూరితమై పాల్కురికి సోముని దలపింపఁజేయుచు మఱొక్కప్పుడు గంభీరమై లోఁతుఁ దెలియనీయక సాఁగిపోవుచుండును. వేరొక్కప్పు డలంకార శోభితమై కులుకుచుండును. ఉదాహరణమునకు అయోధ్యా పురవర్ణనము

"శివుని కెంజడలలోఁ జెలఁగుజాహ్నవికి
సవతు సేయందగు సరయువుపొంత :
ధరణిదేవికి ముఖదర్పణంబనఁగ
బరులకసాధ్యమై పరఁగునయోధ్య" అని వర్ణించి యానగరి

యందు నిర్మలత్వ పావనత్వ స్థిరత్వముల నాలంకారికముగాఁ బొందు పఱిచినాఁడు. ఆ విధముగనే హరిశ్చంద్రునిదేవి దుఃఖమును వర్ణించుచు

"మెఱుఁగు ముత్యంబుల గ్రింగు మీనమ్ము
లఱుగక వెసఁగ్రక్కునట్టి చందమున" నని సొగసైన కన్నుల నీటినుంచి దైన్యము నధికముగా నుట్టిపడఁజేసినాఁడు, ఆ విధముగనే లోహితుని వర్ణించుచు :

"వ్రేలినొయ్యనఁబట్టి వెనుకొనివచ్చు
వెన్న ముద్దకు రూపుపెట్టిన మాడ్కి
నున్న మెత్తనిమేను నొప్పెడువాఁడ" ని వర్ణించి యా

శిశువు యొక్క సౌకుమార్యలాలిత్యాదుల నధికము గావించినాఁడు. మఱియు నిట్లే కార్చిచ్చువంటి దిటికికోనిన చంద్రమతినిగూర్చి

"కలయఁబూచిన కింశుకంబులలోన
జెలువారుచున్న రాచిలుకచందమునఁ
బ్రబల సంధ్యారాగ పటలంబునందు
సొబగొందు క్రొన్నెల సొఁగబాగున" అని చెప్పిన యుప

మాలంకార విధానమెంతయో హృద్యమైయున్నది. ఇఁక నిట్లే హరి శ్చంద్రుని వర్ణించుచు :

"తనువెల్ల సత్యంబు తలవెల్లఁగరుణ
పనువెల్ల ధర్మంబు పలుకెల్లఁ బ్రియము
బొంకునాలుకకుఁ జేర్పుట కానివావి" యను వాక్యము

లందలి పటుత్వము నారయనచ్చును. దీర్ఘసమాస భూయిష్ఠ రచనకు

"దారుణకరవాల ధారాహతారి
వీరకోటీర నవీనమాణిక్య
రంగవల్లీ రణరంగ విఖ్యాత
మంగళ విజయరమా కరగ్రహణ
శస్తమైనట్టి యాతఁడే యోత్తముని
హస్తమేరీతినియలవడుఁ గృపికి" నని చెప్పి ప్రభువుయొక్క యార్భాటము నట్టి పరిభవత్వము గలిగిన పదజాలమునంచే తెలియఁ జేసినాఁడు

శబ్ద వైచిత్ర్యమునకు :-
మందారమంజరీ మంజుమరంద
నందదిందిందిర నందనారామ
కమనీయ వికసిత కనకారవింద
కమలినీతట లతాగారలతాంత" అనుపాదములను పేర్కొనవచ్చును. ఇఁక నచ్చటచ్చట సాంఘికాచారములఁ జూపుచు
"కటకటా కాటికిఁగాళ్ళు సాచియును
విటతనంబులజాడ విడువఁడీబడుగు
కొండంగి వీని వెక్కురు తలదఱుగ
ముండగోష్ఠికి ముక్కుమొగమేడ తనకు
బిడ్డల కొసగక పెండ్లాము కిడక
వడ్డికిచ్చుచుఁ జీమవలెఁ గూడబెట్టి
ధనమంతయును మిండతలకిచ్చె వీని" అని వ్రాసిన ద్విపదలలోఁ గడుముదిలియయ్యు విటులుగా వర్తించువారనియు వడ్డీకిచ్చియు నికృష్టముగా జీవించియు నాధనమును భార్యాబిడ్డలకై కాక రంకుటాండ్రకిచ్చెడివారును గలరని సూచించినాఁడు. మఱొక్కచోట కాలకౌశికుఁడు భార్య నమ్ముచుండిన హరిశ్చంద్రునిజూచి
గడిపోతువలె మేనికండలువెంచి
కసువుఁగట్టెలుమోయఁ గాయపండ్లమ్మ
బసుల జంగిలిగాయఁ బాలేరుదున్న
గోఱమాలి ప్రముచ్చులఁగూడి దూరమున
జెఱవట్టి తెచ్చిన చెలువ నాలనుచు
మెఱఁగి యీరీతి నమ్మట మాకు ద్రోఁచె" నని పలికిన

మాటలలో నేటివలెనె నాఁడుసయితము వృత్తి గౌరవమెఱిగి కష్ట పడి పనులుచేసి పొట్టబోసుకొనక మోసపుల నొనరించెడి వారుండిరని తెలియఁజేసినాఁడు. ఈ విధముగా నీగ్రంథమందు వచ్చు చండాలుల వేటకాండ్రను, గయ్యాళిని, పతివ్రతను, విలాసవతులను, శ్మశానమును, మోసగాండ్రను, మిత్తికిచ్చు విధానములను, రాజధర్మములను, రాజసభలను మొదలగువాని నెన్నిటినో వర్ణించి యీ గ్రంథము నంతటి నపురూపములైన పలుకుబళ్ళకు వింతవింత కూర్పులకు నాటపట్టు గావించి చవులూరింపఁజేసినాఁడు.

తాళ్లపాకతిరువేంగళనాథుఁడు ఉషాపరిణయములో కవి హరి వంశానుసారియై రచించినను ఆయాసందర్భములలో దేశీయాచారముల నచ్చొత్తి రచన గావించినాఁడు. ఉదాహరణమునకు ననిరుద్ధుని గొని తేర ద్వారకానగరమునకేగిన చిత్రలేఖాలంకార విధానములఁజూడుడు

"తోరంపు నునుబొట్టు తోరపుతురుము
బారంబుగా విడిపడకుండ జుట్టి
బిగువుగా నడుము నుబ్బన పడకుండ
జిగినలఁ బట్టుకాసెయు పొందుపఱచి
మంచినీలముల కమ్మలరావిరేక
ముంచ గస్తురియుంట ముంగరవెట్టి
కనకంపుగత్తి భృంగంబుల క్రోవి
చిన్నారి సెలగోల చిప్పచేయమ్మ
తిలకింపు నిసుము కత్తెర సొక్కమందు
బలపంపుబల ముళ్ళబంతి కొంకియును
మొదలైన సాధనంబులుదాల్చి యెంత
పదిలమై ద్వారకా పట్టణచ్ఛాయ" వెడలినదని రచించినాఁడు. ఇందు స్త్రీల యలంకారములేకాక వారు ఒంటరిగా వెడల నప్పు డాత్మరక్షణార్థమై కాసె పొందుపఱిచి, కత్తి, సెలగోల, కత్తెర ముళ్ళబంతి, కొంకి, చిప్పచేయమ్మ మొదలైన సాధనములనుఁ దమ యలంకారవేషములుగా నమరించుకొని వెళ్ళుట గమనింపదగినదై యున్నది.

రఘునాథ నాయకాభ్యుదయమున విజయరాఘవుఁ డానాఁటి శాచరికపు కల్యాణవైభవమును వర్ణించినాఁడు. అందు ప్రథానముగా

"వనితను దోకొని వచ్చి యిర్వురును
బెను తురంగి పరంగి పీటలమీఁద
సమముగాఁ గూర్చున్న సమయంబునందుఁ
గమలవిలోచన కనుసన్న నొక్క-
చిపురాకుబోఁడి దేశీయరాగముల
నవనవంబుగను వర్ణములు కల్పించి
యతను రసాలసయై చిత్రరేఖ
పతిమీఁదఁ జెప్పిన పదములు గొన్ని
తానమానముల సుధారసం బొలుక

వీనులవిందుగా వినుపించె నొకతె" యనియు మఱియు చెలువుగా తంబురచేకొని గట్టి వాద్యంబు పెక్కు-రకముల తాళభేదంబులు మెఱయ డక్కి వాయించినదట. మఱియొకతె కిన్నర బలికించినదట. వంతు విధంబున పదజాతి యమర వీణ వాయించినదొక చెలియట. ఇఁక మురళి, చెంగు, రబాబు, ముఖవీణె, దండె మొదలగు వాద్యముల వినిపించినారని చెప్పి తమ కాలమునాఁడు వర్ధిల్లిన గాన కళాభినివేశమును బ్రదర్శింపఁ జేసినాఁరు. ఇఁక భోజనమును వర్ణించుచు నీతఁ డొకచోట

"సారమౌజంబీర సారంపురుచులు
మీఱంగ లవణంబు మితముగా గూర్చి
మేలైన సొంటితో మిళితమైనట్టి
యేలకిపొడివైచి యింపుదీణింప
దగు వట్టివేళ్ళచే తావులు గట్టిన మజ్జిగనువర్ణించినాడు

ఇఁక మాంసాహారమందు కుంకుమకోడి, కస్తూరికోడి, పాలకోడి, కట్టుకోడి, చిరంజి, నులవకోడి, చేపలయూర్పులను బేర్కొనినాఁడు. చిక్కుడుకాయ రొయ్యలయూర్పు పొడికూరవరలు, ఉప్పు సము, శిఖరిణి మున్నగు వంటకములఁ బేర్కొనినాడు. ఇఁక మండిగెలు, లడ్వములు, వెన్నకజ్జెకాయలు, మణుగుబూలు, పన్నీరుపాయసము, సొజ్జిపాయసః , కరివడలు, జీలకరపాయసము, తెలికుక్కు-డలు, తసిబాలు, వెంకాయ హొట్టెలు, అప్రపువడలు, మననోళ్లూరుచునట్లుగఁ బేర్కొనినాడు. నగలలో - ముద్రికాభరణము, ముత్యాలుంట్లు, శ్రీరామభద్రతాళి, పెద్దచౌకట్లు, కంఠమాలికలు కంటసరము ..రిచెక్కడపుఁదాళి, బాహుపురులు వజ్రములయుత్తరిగెలు, ముంగా

ముహారి, కంకణములు, కంగరణములు, బవిరెలు, బుగడలు, ముత్యాల కంటె, బన్నసరములు, సంజులికమ్మెలు, సరిపెణలు. గంటలమొలనూలు పచ్చఱా పలకలపాదపల్లవము, అందియలు, గిలుకుమట్టియలు, పెంచు రతనాలకుచ్చు, కిరీటము మున్నగు నాభరణములఁ బేర్కొనినాఁడు.

ఈ విధముగా నాఁటి ప్రభువుల జీవనవిధానమును బ్రకటించుచు సంగీతనాట్యకళ సూత్రఁగాఁగొని యీశృంగార ప్రబంధమును రచించి నాఁడు.

ఇఁక నివియనెయను విభజనములేక ద్విపద సాహిత్యమును రచించిన కవులలో సిద్ధేశ్వరచరిత్రకర్త, మల్లారిచరిత్రమనుపేర కర్ణుని వంశచరిత్రమును రచించిన మరింగంటి వేంకటాచార్యుడు, దీనినే విపులముగా రచించిన ఎఱ్ఱమిల్లి పేరరాజకవి, చల్లాగురువయ్య, సారంగధర చరిత్ర కర్తయైన బాడుల శంభుదాసుఁడు, భానుకల్యాణ కర్తయైన చంద్రశేఖరకవి, కామశాస్త్రమునుసురా భాండేశ్వరమను పేర రచించిన గురవయ్య, ధర్మాంగదచరిత్రకర్త బొమ్మకంటి నరసింహము, కుశలవోపాఖ్యాన కర్తయైన లాపనూరి రామాచార్యుడు, కపోతవాక్య కర్తయైన ఓబళయ్య, రుక్మాంగద చరిత్రకర్తయైన దర్బాకవిగిరి, విక్రమార్కుని కథలనుపేర ద్విపద గ్రంథమును రచించిన కొండయ్య మున్నగువారిని బేర్కొనవచ్చును.

ఈ విధముగా దేశీయమైన ఛందోరీతుల ననుసరించి గానానుకూలతను బొందుపఱిచి మహాకావ్య యోగ్యముగాఁ దీర్చిదిద్దినట్టి పాల్కురికిసోమనాథునిచేత గ్రహింపబడిన ద్విపద సాహిత్యము రాను రాను పలువురు కవులచే నొక ప్రత్యేకసాహిత్య ప్రక్రియగా వెలసి అపురూపమైన సాహిత్యముగా రూపొందినది అయ్యును నీ ప్రక్రియా విధానము నంతటిని సాకల్యముగా జూపవలను పడలేదు. ఆ యా గ్రంథముల నుండి వేరువేరుగా భాసించు విశేషాంశములను మాత్రమే కొని దిఙ్మాత్రముగాఁ జూపిన ద్విపద సాహిత్యవికాస వ్యాసమందలి గుణావగుణముల విజ్ఞులు మన్నింతురు గాక.